తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 22 జనవరి 2025 | పేజీలు-23

## శిగముగిన కొండపోచమ్మ

- తరలివచ్చిన వేలాది భక్తులు
- భక్తుల నామస్మరణతో మారుమోగిన ఆలయం






- విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసిన విద్యాశాఖ అధికారులు
- మసకబారుతున్న ప్రభుత్వ బడుల ప్రతిష్ట
- కుంట్లూరు ప్రభుత్వ బడులకు రక్షణ కరువు

# ప్రభుత్వ బడుల్లో పంతుళ్ళ కొరత




**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 21(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ బడులను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ప్రభుత్వం పదే పదే ఘంటాపదంగా చెబుతున్న అది ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రభుత్వ ప్రకటనలతో ఉత్సాహంతో ప్రభుత్వ బడుల్లో చేరుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కనీస వసతులు లేకపోవడంతో నిరాశే మిగులుతుంది.ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అవసరమైన కనీస మౌలిక వసతులను కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ - మిగతా2లో

# రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- కంది మండలం , చెరియాల గ్రామసభకు హాజరైన కలెక్టర్
- సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- గ్రామసభ లకు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



# ప్రభుత్వ బడుల్లో పంతుళ్ళ కొరత

-మొదటిపేజీ తరువాయి

మెట్టు మండలం కుంట్లూరు లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో భావి భారత పౌరుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. హైస్కూల్లో మొత్తం 374 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా అందులో 134 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో, 240 మంది ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఒక ప్రధానోపాధ్యాయుడు,సుమారు 14 మంది ఉపాధ్యాయులు,ఒక పిడి అవసరం ఉండగా కేవలం ఏడు మంది ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ నెట్టుకొస్తున్నారు .దీంతో ఉపాధ్యాయులపై భారం పెరగడంతో తాము విద్యార్థులకు సరైన న్యాయం చేయలేకపోతున్నామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుంట్లూరు ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్నదని, విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్న ఇతర పాఠశాలల నుండి సిబ్బందిని ఇక్కడకు రప్పిస్తే విద్యార్థులకు సరైన న్యాయం జరుగుతుందని అందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భోజనాల కోసం నిర్మిస్తున్న వంటశాల గది నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది.విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం లేదు, సరైన వసతులు లేకపోవడంతో హై స్కూల్ విద్యార్థులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడల వద్ద మూత్ర విసర్జన చేస్తుండడంతో పక్కనే ఉన్న తరగతి గదుల విద్యార్థులు ఆ కంపుతో చదువుపై దృష్టి సారించలేకపోతున్నారు. స్కూల్ పని వేళలు ముగిసిన తర్వాత కొందరు గోడదూకి లోపలికి వచ్చి సిగరెట్లు త్రాగడం,గుట్కాలు నమలడం, మద్యం సేవించడం చేస్తూ దేవాలయం వంటి విద్యాలయం పరిసర ప్రాంతాలను కలుషితం చేస్తున్నారు, ఇందులో హైస్కూల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు కూడా కొందరు ఉన్నట్లు సమాచారం.ఇక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సమస్యలు వర్ణిస్తే చేంతాడు అంత పొడవు అవుతాయి.కొందరు ఆకతాయిలు స్కూల్ ప్రహరీ గోడ దూకి వచ్చి వంట పాత్రలను భద్రపరిచే గది తలుపులను పాక్షికంగా ధ్వంసం చేసి,కిటికీ ఊచలను వంచి వంట పాత్రలను దొంగలించేందుకు ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించారని స్కూల్ సిబ్బంది తెలియజేశారు.వాటర్ ట్యాంకు బాత్రూములకు అమర్చిన నల్లాలను సైతం ధ్వంసం చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు ఇంటి నుండి వాటర్ బాటిల్ లలో తెచ్చుకునే మంచినీరు తప్పఇక్కడ మంచినీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.మరుగుదొడ్ల కు తలుపులు లేకపోవడంతో మలమూత్ర విసర్జనకు వెళ్లేందుకు విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జిల్లా కలెక్టర్ వస్తున్నారంటేనే సమస్యను పరిష్కరిస్తారా? స్కూల్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగి పాములకు ఆవాసంగా మారాయి,విద్యార్థుల తరగతి గదుల మెట్ల దగ్గర రంధ్రంలో పాము కు సంబంధించిన కుబుసం ప్రత్యక్షం కావడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. స్కూలుకు వెళ్లడానికి సైతం జంకారు, అయినా విద్యాశాఖ అధికారులకు ఇవేమీ పట్టవు, ఇటీవల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గత నవంబర్ నెల చివరలో కుంట్లూరు ప్రభుత్వ బడుల ఆకస్మిక పర్యటనకు వస్తున్నారనే సమాచారంతో అప్పటివరకు సమస్యపై దృష్టి సారించని అధికారులు ఆగమేఘాలపై స్కూల్ ప్రాంగణంలో గల పిచ్చి మొక్కలను చెత్తను తొలగించారు. హై స్కూల్ లో కూలిపోయిన మెట్లకు సైతం మరమ్మత్తులు చేపట్టారు.

ప్రభుత్వ బడులపై పర్యవేక్షణ లేని మండల విద్యాశాఖ అధికారుల తీరు విద్యార్థులు చదువుకుంటున్న స్కూల్ ప్రాంగణంలో విష జంతువులు సంచరిస్తున్న విద్యాశాఖ అధికారులకు పట్టింపు లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నెలకు ఒకసారి అయినా ప్రభుత్వ బడులను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించవలసిన బాధ్యత మండల విద్యాశాఖ అధికారిపై లేదా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

ఏదైనా ప్రమాదం జరిగితే గాని విద్యాశాఖ అధికారులు స్పందించరా? ఇటీవల హయత్ నగర్ లోని ప్రభుత్వ హైస్కూల్లో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా స్కూల్ ఇనుప గేటు మీద పడి ఓ బాలుడు మరణించి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడు. స్కూల్ ప్రాంగణంలో విష జంతువులు సంచరిస్తూ ఏ విద్యార్థినైనా పాము కాటు వేస్తే పరిస్థితి ఏంటని,ఆకతాయిలు గోడ దూకి వచ్చి తరగతి గదులను అపరిశుభ్రం చేస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుట్కాలు సిగరెట్లు సేవించడం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించి, స్కూల్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అర్హులందరికీ పథకాలు అందించేందుకే గ్రామసభలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్** : అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ప్రభుత్వ పథకాల అమల్లో భాగంగా జిల్లాలోని చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతే గ్రామాల్లో, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో నిర్వహించిన గ్రామ, వార్డు సభలకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఏర్పాటుచేసిన వార్డు సభలో మాట్లాడుతూ అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు దరఖాస్తులను గ్రామ వార్డు సభల్లో సమర్పించాలని సూచించారు. అధికారులు దరఖాస్తుల రిజిస్టర్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ప్రస్తుతం గ్రామసభలో ప్రకటించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని అన్నారు. ప్రజలు ఏ పథకం కోసం అయినా తెల్లగాగితంపై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రజా పాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు చేర్చేందుకు కూడా గ్రామసభలో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

**వనపర్తి** : సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తెలిపారు. జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా మంగళవారం మొదటి రోజు కొత్తకోట మండలంలోని కానాయిపల్లి గ్రామంలో జరిగిన గ్రామ సభకు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## శిగమూగిన కొండపోచమ్మ

**- బైండ్ల పోతరాజుల ఆటలు, ఒగ్గు కళాకారుల ధూంధాంలు**

**- నల్లరాతి కొండపైకి ఎక్కిన యువ భక్తులు**

**- ఒడిబియ్యం పోసేందుకు పోటీ**

**- ముగిసిన పట్నం వారం**



**జగదేవపూర్: జనవరి21(ప్రజాజ్యోతి)** కొత్త కుండలు.. వేప కొమ్మలు.. బంతిపూల దండలు.. తీరొక్క రంగుల పూల దండలతో తయారుచేసిన కొండపోచమ్మ బోనాలు.. మహిళలు నెత్తినెత్తుకొని డప్పు వాయిద్యాల మధ్య లయబద్ధంగా నాట్యం చేస్తుంటే కొండపోచమ్మ ఆలయ ప్రాంగణమంతా భక్త పరవశం నెలకొంది. మంగళవారం కొండపోచమ్మ ఆలయ ప్రాంగణం మొత్తం అమ్మవారి నామస్మరణతో మారుమోగింది. జగదేవపూర్ మండలంలోని శ్రీ కొండపోచమ్మ జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం అమ్మవారి చెంతకు సుమారు 60 వేలకు పైగా భక్తులు చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారని ఆలయ ఈవో రవికుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం మల్లన్న వద్ద అగ్నిగుండాలు, పెద్ద పట్నం కాగానే భక్తులు భారీ సంఖ్యలో కొండపోచమ్మకు చేరుకున్నారు. కొండపోచమ్మ ఆలయం నుంచి ఎల్లమ్మ గుడి వరకు భక్తులతో నిండిపోయింది. ఆలయం చుట్టూ ఎటుచూసిన కిలోమీటర్ వరకు గుడారాలు నిలిచాయి. తిగుల్ నర్సాపూర్ గ్రామ సమీపం వరకు పంట పొలాల్లో భక్తులు వంటలు చేసుకోవడం కనిపించింది. ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాలతో నిఘా పెంచారు. తల్లి పోచమ్మకు దండాలు కొండపోచమ్మకు వచ్చే భక్తులు కొత్త కుండలో నైవేద్యం వండి బోనాన్ని తయారు చేశారు. అనంతరం మహిళలు బోనాలు నెత్తినెత్తుకొని డప్పు చప్పుల మధ్య నాట్యం చేస్తూ అమ్మవారి చెంతకు చేరుకొని నైవేద్యాన్ని సమర్పించి ఆశీస్సులు పొందారు. అలాగే తల్లి పోచమ్మకు ఒడిబియ్యం పోయడానికి భక్తులు పోటీపడ్డారు. మొక్కిన భక్తులు తల్లి చెంతకు చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే తొట్టెల కలగాలని భక్తులు అమ్మవారి గుడి పక్కన ఉన్న చెట్టుకు తొట్టెలా కట్టారు. వేలాది మంది భక్తులు ముడుపులు కట్టారు. బోనం ఎత్తిన జోగు శ్యామల ప్రతిసారి కొండపోచమ్మ తల్లికి జోగు శ్యామల బోనం సమర్పిస్తుంది. అందులో భాగంగానే మొదటి వారం పట్నవారం కావడంతో మంగళవారం కొండపోచమ్మ ఆలయానికి చేరుకొని బోనం తయారుచేసి డబ్బు చప్పుళ్ల మధ్య శిగమూగుతూ అమ్మవారి చెంతకు చేరుకుంది. అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ముక్కలు తీర్చుకున్నారు. ఉదయం నుండి విద్యుత్ సమస్య తీవ్రంగా ఏర్పడింది. దీంతో భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారు.

# దళిత ప్రధానోపాధ్యాయుడిని అవమానపర్చిన నిందితుల ను వెంటనే కఠినంగా శిక్షించాలి

**- అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్దలక్ష్మణ్**

**చిన్నకోడూర్, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

రంగారెడ్డి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం మండలం పహడిషరిఫ్ పోలీస్ స్టేషను పరిధిలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు దళితుడైన పై దాడి చెసి కాళ్ళు మొక్కించుకొని అవమానపరిచిన నిందితులన పై కఠిన చర్యలు తీసుకొవాలని ప్రజా యువజన సంఘాల ఆధ్వర్యంలోని డిమాండ్ చేశారు.దళిత ప్రధానొ పాధ్యా యుడు రాములు పై దాడి చెసి అవమానపర్చిన అయ్యప్ప స్వాములను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అంతకు ముందు భారత్ నగర్ లో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. పాఠశాల లో మత విశ్వాస కార్యక్రమాలు నిర్వహించకుండా ఎపి ప్రభుత్వం లాగా తెలంగాణ ప్రభుత్వం సైతంజీవో తీసుకరసవాలన్నారు. గజిటెడ్ .ప్రధానోపాధ్యాయులు దళితుడైన రాములు పై మతోన్మాద. మూకలుఅయ కల్పించాలన్నారు. అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం ఉద్దేశపూర్వకంగా దాడి చెసి బెదిరింపులకు పాల్పడి అయ్యప్ప స్వాముల కాళ్ళను టిచర్ తో మొక్కించుకొని, క్షమాపణ చేప్పించి ఆవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ మాట్లాడుతూ 2024 డిసెంబర్ 21నాడు విద్యార్థులను లెక్కలు అప్పచెప్పాలని అడిగిన పాపానికి, సరిగా లెక్కలు చెప్ప నందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టిన%శీ%దుకు ప్రతిగా, కాలితో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని తన్నాడనే దుష్ప్రచారం చేసి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి డిసెంబరు 23 వతేదీ వరకు ఒక ముఠాను సమీకరించి, పథకం ప్రకారం ప్రధానోపాధ్యాయుడి పై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి, ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడంఅత్యంత హేయమైన చర్య అన్నారు.



ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసి కస్థైర్యాన్ని దెబ్బ తీస్తుందన్నారు .అంతే కాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్తి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లేకుండా హిందుత్వ సంఘాలు, స్వాములు అనే వాళ్ళు. ఈ విషయాన్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని ,కొట్టడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, భయభ్రాంతులకు గురి చేయడం, చట్ట వ్యతిరేకమైనదని అమానవీయమైనదన్నారు. విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజం లోని ఎలాంటి మూఢ విశ్వాసాలకు బానిసగా మారి, శిరస్సు వంచడం, కాళ్ళను మొక్కడం వంటి మూఢ నమ్మకాల తదితరపనులు చేయకూడదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ .చేయడం, కుట్రపూరితంగా పథకం ప్రకారం దాడి గాపరి గణించాలన్నారు. అంతే కాకుండా దాడిలో పాల్గొన్న నిందితుల పై నమోదైన (ఎఫ్.ఆర్.ఐ .నెంబర్682/2024 ,తేది29-12-2024 )కేసు లో నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చెశారు. పాఠశాలలు శాస్త్రీయ భావనలను పెంపొందించాలని, ప్రధానంగా విద్యార్థులలో, సమాజంలో శాస్త్రీ యభావనలని, ఆలోచన పెంపొందించాలి. పాఠశాలలో ఎలాంటి మతవిశ్వాస కార్యకాల పాలు చేయవద్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చెస్తున్న జివొ ను తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం నూతన జిఓ.తీసుకవచ్చి. ప్రభుత్వ, ప్రవేట్ .పాఠశాలలో మతవిశ్వాస, విద్వేష కార్యక్రమాలను ఆరికట్టాలన్నారు. అంతే కాకుండా ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలన్నారు.

# ప్రజా పాలనకు విస్తృతంగా దరఖాస్తులు



**రాయపోల్/ దౌల్తాబాద్ జనవరి 21 ప్రజా జ్యోతి :**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అర్హుల కోసం ప్రజా పాలన సభలకు మండల వ్యాప్తంగా విస్తృతంగా దరఖాస్తులు వస్తున్నాయి. మంగళవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో తాసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, మొదలైన అధికారుల పర్యవేక్షణలో ఆయా గ్రామాలలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో అధికారులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని , సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ప్రజలు ఎవరి మాటలు నమ్మి పైరవీకారులకు డబ్బులు ఇవ్వవద్దని కోరారు. అర్హతను బట్టి ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు ప్రజా ప్రతినిధు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందుతాయి..

**- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**



**జగదేవపూర్: జనవరి21(ప్రజాజ్యోతి)**

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయనీ సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. జగదేవపూర్ మండల పరిధలోని 8 గ్రామాల్లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాల పై ఎంపీడీఓ బి. యాదగిరి ఆద్వర్యం లో క్లస్టర్ ఆఫీసర్ వారీగా మంగళ వారం గ్రామసభలు నిర్వచించారు. ఈ కార్యక్రమం లో భాగంగా రాయవరం గ్రామ సభలో సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతు భరోసా పతకం లో సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందుతుందని గ్రామ సభలలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటెర్ నరేందర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణామోహన్ రావు, ఎంపీఓ ఖాజా మొయినోద్దిన్, మండల వ్యవసాయధికారి వసంత రావు వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చేదాక పోరాటం ఆగదు..

**- అప్లికేషన్ పెట్టుకున్న ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి**

**- బిఅర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి..**

**జగదేవ పూర్ : జనవరి21(ప్రజాజ్యోతి)**

మరోసారి ప్రజలను మోసం చేయడానికీ రేవంత్ సర్కార్ ముందుకొస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,గజ్వేల్ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రములో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచాక స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉన్న సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై వచ్చే ఎన్నికలలో ఓడిపోతే ప్రజలలో చులకన అయిపోతామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 తేదీతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందని తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మరొక్కసారి ప్రజలను మోసం



చేయడనికి ఊరికి 20 రేషన్ కార్డు లిస్టు ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా పాలన అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేవరకు పోరాటతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎక్బల్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు,పిర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,మండల నాయకులు కనకయ్య,శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మహేష్, మాజీ వార్డు సభ్యులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన బిఆర్ఎస్ నేత విగ్నేష్ గౌడ్

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**



ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబం పట్ల బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ మానవత్వం చాటుకున్నారు. చేవెళ్ల మండలం, కమ్మేట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్య యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి బ్రెయిన్లో బ్లడ్ ఫ్లాట్ అయ్యి పక్షవాతంతో బాధపడుతున్నారు. యాదయ్య వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు తమ యావదాస్తిని అమ్ముకొని చికిత్స చేయించారు. సామాజిక మధ్యమంలో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల గురించి తెలుసుకొని గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ తన వంతు సహాయంగా 10 వేలు నగదును యాదయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ... యాదయ్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. దాతలు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, రాఘవేందర్ గౌడ్ రాఘవేందర్ పాల్గొన్నారు.

# దారుణం.. బాలికను చంపింది కన్న తండ్రే సంగారెడ్డి

జనవరి 21 (ప్రజా జ్యోతి)

రాయికోడ్ మండల సంగాపూర్ గ్రామంలో ఈనెల 16వ తేదీన వైష్ణవి అనే బాలిక బావిలో అనుమానాస్పదంగా స్థితిలో చనిపోయిన ఘటనను పోలీసులు విచారించగా ఆమె కన్న తండ్రే సతీష్ హంతకుడని తేల్చారు. ఈ సందర్భంగా.. జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైష్ణవి తండ్రి మాదుగడ్డ సతీష్ దాదాపు 12 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ఎరుకలి అనితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కూతుర్లు సంతానం కలిగినారు. గత ఒక సంవత్సరం నుంచి తన భార్యని అనుమానిస్తూ వేధించగా అట్టి బాధలు భరించలేక తేదీ 8 -11-2024 నాడు ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. గత కొద్ది రోజుల నుంచి సతీష్ కూతుర్లు వైష్ణవి, వైషు తన తల్లి అనిత దగ్గరకు వెళ్లిపోతామని చాలాసార్లు ఆధార్ కార్డులు, బట్టలు బస్తాలో పెట్టుకొని సంగాపూర్ చౌరస్తా కు పోతుంటే సతీష్ కు తెలవగా వారిని ఇంటికి తీసుకుని వచ్చాడు. గ్రామంలో అందరూ అతని భార్య వెళ్లిపోవడం మళ్లీ మళ్లీ వారి కూతుర్లు ఇంటి నుంచి వెళ్లడం అందరికీ తెలిసింది. అందువల్ల అందరూ అతని చూసి అతని భార్య ఎవరితోనో లేచిపోయిందని బిడ్డ వైష్ణవి కూడా పోతుందని నవ్వుకోవడం అతనికి తెలిసింది. అతని భార్యకు సంబంధించిన ఏ గుర్తులు కూడా ఊరిలో కానీ, అతని వద్ద కానీ, ఇంట్లో కాని ఉండకూడదని బిడ్డను చంపుదామని నిర్ణయించుకున్నాడు. తేదీ 9- 1- 2025 గురువారం రాత్రి వైష్ణవి, సతీష్ ఇద్దరు మాత్రమే ఇంట్లో పండుకున్నారని తెల్లవారి జామున 5 గంటలకు సతీష్ నిద్రలేచి వైష్ణవి మీ అమ్మ దగ్గరకు వదిలి పెడతానని ఆమెను తీసుకొని కేశిరెడ్డి వ్యవసాయం బావి దగ్గరికి తీసుకువస్తుండగా ఆమె ఇక్కడెక్కడికి అని అడగగా బలవంతంగా తీసుకెళ్లి నీళ్లతో ముఖం కడుక్కోమని చెప్పి నీళ్లు చల్లగా ఉన్నాయని కడుక్కోనని అనగా చెంప మీద కొట్టి గొంతు పిసికి బావిలో తోసినాడు. ఆమె బట్టల బస్తా తెచ్చి అక్కడే బావి ఒడ్డు మీద పెట్టి తిరిగి వచ్చినాడు. సతీష్ తల్లి సమ్మమ్మ వైష్ణవి కనిపించడం లేదని అడగగా ఏమి



తెలువనట్లు చెప్పాడు. నువ్వు ఎప్పుడు చూసినావని సమ్మమ్మను అడగగా నిన్న మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని చెప్పి ఏమీ తెలియనట్లు తల్లితోపాటు ఊరు అంతట వెతికాడు. తేదీ 16-01-2025 నాడు ఉదయం ఎనిమిదిన్నర గంటల సమయంలో గ్రామస్తుడైన శ్రీకాంత్ ద్వారా తెలిసినది కేశిరెడ్డి వ్యవసాయ బావిలో ఆడపిల్ల శవం ఉంది అని. అప్పుడు సతీష్ ఏమి తెలవనట్లు తల్లితోపాటు వెళ్లి చూసినాడు. అప్పుడు అక్కడ అతని తల్లి, అత్తగారి బంధువులు వైష్ణవి మృతి పై సతీష్ మీద అనుమానం పడి అతనే చంపినాడు అని తిట్టినారు. ఈరోజు సతీష్ ను పట్టుకొని తమదైన శైలిలో విచారణ చేయగా అతను నేరాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి వైష్ణవి బస్తా, బట్టలు,ఫ్యామిలీ ఫోటో, ఆమె ఆధార్ కార్డు స్వాధీనం చేసుకున్నామని అతన్ని రిమాండ్కు తరలిస్తున్నామని తెలియపరిచారు. ఈ సమావేశంలో ఎస్సైలు నారాయణ, నికీత్, వెస్లీ, సిబ్బంది సంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుంది వి.జగదీశ్వర్ గౌడ్





-అర్హు లైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందీ

శేరిలింగంపల్లి,జనవరి 21 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఇందిరమ్మ సభలను వినియోగించుకోవాలని, వార్డు సభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగస్వామ్యమై అర్హులకు సం క్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొన్నా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతీ ఒక్క రికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు,రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పట్టణ గ్రామ సభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి వార్డ్ కార్యాలయంలో నేటి నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే సభలను వినియోగించుకొని రేషన్ కార్డుల మరియు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.అర్హు లైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని,ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు చేయని వారు గ్రామాల్లో 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రా మసభలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 75 గజాల స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభు త్వం నాలుగు విడతలుగా రూ.ఐదు లక్షలు ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డుల జారిపై కీలక ప్రకటన చేసారని,జాబితాలో పేరు రనివారు ఆందోళన చెందవద్దని నేటి నుంచి నివహించే ఇందిరమ్మ సభల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోగలరు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,నాయకులు నాగేశ్వరరావు,కోటేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముష్తాఫ్,రెహ్మాన్,రాజు,కిట్టు,నరేష్,ప్రభు,మెయిన్,శ్రీనివాస్ గౌడ్,అంజద్,ఖాజా,ముక్తార్,మణికప్ప,రాజేష్,శంకర్ మహిళలు శిరీరేఖ,అనిత,లక్ష్మీ,శ్రీజ రెడ్డి,ప్రేమ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ నోట్



హైదరాబాద్, మంగళవారం:

మెహిదీపట్నం లోని జి . పుల్లారెడ్డి హైస్కూల్, లో “10వ తరగతికి తర్వాత ఏం చదవాలి ” అనే శీర్షికతో ఒక ఉపయోగకరమైన సెమినార్ను వింగ్స్ మీడియా మరియు G5 మీడియా గ్రూప్ వారు 21st సెంచరీ ఎడ్యుకేషనల్ అకాడమీ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ ద్వారా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు, 10వ తరగతి తర్వాత ఉన్న వివిధ విద్యా అవకాశాలను గురించి తెలియ చేయడం జరిగింది . 21st సెంచరీ ఎడ్యుకేషనల్ అకాడమీ ఛైర్మన్ శ్రీ. పి. కృష్ణ ప్రదీప్ , విద్యార్థులకు తమ బలాలు మరియు బలహీనతలను గుర్తించి, సమర్థమైన విద్యా మరియు ఉద్యోగ ఎంపికలు చేసుకోవాలని సూచించారు. వారు సినిమా మరియు సెల్ ఫోన్‌లను దూరంగా ఉంచి, “4 C'o” అయినటువంటి సందర్భం, సంకల్పం, పరిణామాలు, మరియు సమకాలీనత ను కలిగి ఉండాలని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ IIT మరియు NEET కాకుండా విద్యార్థులకు ఉన్న ప్రత్యామ్నాయ కెరీర్ మార్గాల గురించి వివరించారు. CLAT (కామన్ లా అడ్మిషన్ టెస్ట్), CUET (కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్) మరియు IPMAT (ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్) వంటి కోర్స్ చేసిన వాళ్ళకి మంచి ఉద్యోగ అవకాశాలను ఉంటాయని చెప్పారు . విద్యార్థులు గణితం, రీజనింగ్ మరియు జనరల్ నాలెడ్జ్ మీద శ్రమ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి సంగీతా , వింగ్స్ మీడియా డైరెక్టర్ గిరి ప్రకాష్ , ఎడిటర్ గణేష్ , మేనేజర్స్ మహేష్ మరియు ప్రసాద్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జనవరి 21(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృష్ణ కు 57,500/-, తడకల మంజుల కు 60,000/-, కల్లెం రవీందర్ గౌడ్ కు 30,000/-, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు పంపిణీ చేశారు..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు సీఎంర్ఫ్ ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్ , వెంకటేశ్వర్ రెడ్డి పాటు తదితరులు పాల్గొన్నారు..

# పరికి చెరువు హద్దులు నిర్ణయించేంత వరకు నిర్మాణాలు ఆపండి.

**-ప్రజావానిలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ సిపిఐ వినతి**

**కుత్బుల్లాపూర్ జనవరి 21(ప్రజా జ్యోతి )**




COMMUNIST PARTY OF INDIA (CPI)
QUTHBULLAPUR CONSTITUENCY COUNCIL
E. UMA MAHESH

కలెక్టర్ ,ప్రభుత్వ రికార్డుల ప్రకారం పరికి చెరువు విస్తీర్ణం 60.84 ఎకరాలుగా ఉందని కాని నేడు అది మొత్తం మాయం అయ్యిందని కావున వెంటనే నిర్మాణాలను ఆపివెయ్యాలని కోరుతూ సోమవరం నాడు జరిగిన ప్రజావాని లో హైడ్రా కమీషనర్ రంగనాథ్ సిపిఐ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ పరికి చెరువు విస్తీర్ణం,ఎఫ్ టి ఎల్ హద్దులు,ప్రభుత్వ సర్వే నంబర్లను,గతంలో ఉన్న ఫోటోలను ఇతర ఆధారాలను చూపించడం జరిగింది. అదే విదంగా పరికి చెరువును,గుట్ట పై ఉన్న భూములను హైడ్రా కమీషనర్ పర్యటించినప్పటికి నూతంగా బేస్మెంట్ నిర్మాణం జరిగిందని చెప్పగా,ఈ అరు నెలలుగా ఏ కొత్త నిర్మాణం అక్రమమని తెలితే కచ్చితంగా కూల్చివేస్తామని, బుధవారం నాడు అందరితో సమావేశం నిర్వహిస్తామని కావున ఆ రోజు ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయిద్దామని అన్నారు.ప్రజావానిలో హైడ్రా కమీషనర్ అన్ని వివరాలను అడిగి తెలుసుకోవడం తో పాటు ప్రతిదీ ఫోటో లో చూపెటడ్డం , అధికారులకు సమస్యపైన సమాచారం సేకరించి చర్యల కోసం ఆదేశించడం ఒక శుభాపరిణామని చర్యలు కూడా తీసుకుంటే చెరువులను,భూములను కాపాడుకోవచ్చని సిపిఐ నాయకులు భావించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,కార్యవర్గ సభ్యులు రాములు,కే.వెంకటేష్, నాయకులు సామెల్,నరేందర్ లు పాల్గొన్నారు.

# 18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 21(ప్రజా జ్యోతి )**

18వ డివిజన్ కావ్య ఎవెన్యూ కాలనీ నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరందర్ రెడ్డి , ఇతర స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, న్. ఎం. సి కార్పొటర్లు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, న్. ఎం. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మరియు కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు పాల్గొన్నారు.

# లిరేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ










**-కంది మండలం , చెరియాల గ్రామసభకు హాజరైన కలెక్టర్**

**-సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా**

**-అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**-గ్రామసభ లకు రాని వారు ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు**

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి , జనవరి 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కంది మండలం, చెరియాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలలో రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు , పంచాయతీ రాజ్ అధికారులతో సంయుక్త సర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వేచేసాము .సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా క్రింద 12 వేలు ప్రతి ఏటా పెట్టుబడి సాయం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో సాగుకు యోగ్యం కానీ వ్యవసాయ భూముల వివరాలు జాబితా గ్రామసభలు తెలియజేయడం జరుగుతుందనితెలిపారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఉపాధి హామీ పథకంలో 23 - 2024 సంవత్సరంలో 20 రోజులు పనిచేసిన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎంపిక చేయనునట్లు కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదుచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇందిరమ్మ ఇండ్లు ఆహారభద్రతా కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. గ్రామసభలో లో దరఖాస్తు చేసుకొని వారు మున్సిపల్ కేంద్రాలు ,మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రారంభమైనప్పటినుండి ఈ కేంద్రాలు నడుస్తూనే వున్నాయనితెలిపారు . ప్రజాపాలన కేంద్రాలు నిరంతరం పనిచేస్తాయని అన్నారు . ఎటువంటి అపోహలు పడకుండా ప్రజలు గ్రామసభలు,వార్డు సభలు ,ప్రజాపాలన కేంద్రాలను వినియోగించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం గత 15 రోజులుగా అధికారులు బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరిపినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన ప్రకారం జాబితాలు రూపొందించి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు జేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ క్రాంతి వల్లూరు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయలక్ష్మి , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సైబరాబాద్ లో 7వ వార్షిక క్రీడలు ఆటలు డ్యూటీ మీట్ 2025 గొప్ప ప్రారంభోత్సవం






**– సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీఎస్ ప్రారంభించారు**

**శేరిలింగంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

సైబరాబాద్ 7వ వార్షిక క్రీడలు, ఆటలు & డ్యూటీ మీట్ – 2025 మంగళవారం జనవరి 21, 2025 సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఈట్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీఎస్, జోనల్ డీసీపీలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు బెలూన్లు పావురాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముందు, కమిషనర్ వివిధ జోన్ల నుండి వచ్చిన పోలీసు అథ్లెట్ల నుండి సెరిమోనియల్ సెల్యూట్ స్వీకరించి, 7వ వార్షిక క్రీడలు, ఆటలు & డ్యూటీ మీట్ – 2025ను ప్రకటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్, క్రీడలు & క్రీడలలో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు. మరియు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనమని అన్ని పోలీసు సిబ్బందిని ప్రోత్సహించారు. ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యకరమైన శరీరంలోనే ఉంటుందని సీపీ నొక్కి చెప్పారు. నడక, పరుగు, ఫుట్‌బాల్ ఆడటం, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, ఈత లేదా మరేదైనా వ్యాయామం అయినా, రోజువారీ జీవితంలో శారీరక శ్రమను చేర్చడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మొత్తం శ్రేయస్సును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ శారీరక శ్రమను వారి దినచర్యలో భాగం చేసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతం చేయడానికి కనీసం ఒక కార్యక్రమంలోనైనా పాల్గొనాలని ఆయన సీనియర్ అధికారులను కోరారు. ఈ సంవత్సరం, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబాల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల నిబద్ధతకు అనుగుణంగా, అనేక ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు వివిధ రకాల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ఇతర ముఖ్యమైన ఆరోగ్య తనిఖీలు ఉన్నాయి. జీవనశైలికి సంబంధించిన ఇతర వ్యాధుల నుండి వ్యక్తులను రక్షించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి కాబట్టి, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ కోరారు. స్పోర్ట్స్ మీట్‌లో అన్ని జోన్‌లు విభాగాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు, ఇది సైబరాబాద్ పోలీసులలో ఆరోగ్యకరమైన పోటీ, స్నేహ స్ఫూర్తికి దోహదపడింది. ఈ కార్యక్రమంలోవార్షిక క్రీడలు, ఆటలు %డ% విధి మీట్ –2025లో సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీఎస్, సైబరాబాద్ జెటి. సిపి ట్రాఫిక్ డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్, మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ జి, ఐపీఎస్, మేడ్చల్ డిసిపి ఎన్. కోటి రెడ్డి, ఐపీ ఎస్ బాలానగర్ డిసిపి కె. సురేష్ కుమార్, ఐపీఎస్, రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్. పాల్గొన్నారు. శ్రీనివాస్, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, ఐపీఎస్., ఉమెన్ %డ% చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ (డబ్ల్యు అండ్ సీఎస్డబ్ల్యు) డీసీపీ సృజన కర్ణం, ఈఓడబ్ల్యు డీసీపీ కె. ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డీసీపీ బి. శ్రీబాల, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సాయి, రోడ్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఎల్సీ నాయక్, మేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్, మాదాపూర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హ్యూమానిటీస్ డీసీపీ సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ కె. గుణశేఖర్, ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, సీఏఓ అడ్మిన్ గీత, జేఏఓ సాయి కుమార్, సీటీసీ వైద్యులు సుకుమార్, సరిత, సీఏఆర్ హ్యూమానిటీస్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి

**–బి ఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచాలి**

**–కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం**

**కూకట్ పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గ సమస్యలపై కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నాడు బిఆర్ఎస్ పార్టీ పాలనలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో ఉపయోగపడే పనులు చేశామనీ, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కార్పొరేటర్లు, నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే అండగా నిలుస్తున్నారని, ఆ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకు కార్యకర్తకు ఏ సమస్య ఉన్న తనకు తెలియపరచాలని సూచించారు. ఇదే సమయంలో నాడు కెసిఆర్ హయాంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, నేడు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తిరిగి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఇందుకు నాయకులు, కార్యకర్తలు కూడా తమ వంతు కృషి చేస్తూ పార్టీకి అండగా ఉంటూ కేసిఆర్ హయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబూరావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు, మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, భిక్షపతి, శాకయ్య, సురేష్ యాదవ్, అలయ్య, అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సాయి బాబు చౌదరి, శ్యామల రాజు, రాములు, మక్కల నరసింగరావు.. ప్రభాకర్ .. హరనాథ్.... నరేంద్ర గౌడ్, జంగయ్య, సుధాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బొట్టు విష్ణు, సత్యం, ఎర్రబెల్లి సతీష్ రావు, రాజేష్ రాయ్, తిరుపతి, నరేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేసిన

**–రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజ్ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజ్ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్లలో చాల వరకు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అలాగే ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని, ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని బుమన్న యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ఎంపి ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపిటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలక చైర్మన్లు చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించాలని వినతి పత్రం ఇస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న అందెల సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్...



**కూకట్ పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను మంగళవారం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. క్రీడల పట్ల యువకులు, యువతులను ప్రోత్సహిస్తున్న శేరి సతీష్ రెడ్డిని సింగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎన్జీవో సంస్థ



**కూకట్ పల్లి, జనవరి 21 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో మంగళవారం ఎన్జీవో సాఫ్టేర్ కంపెనీ సంక్రాంతి సంబరాల్లో భాగంగా రాజేశ్వరి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు, ప్లేట్లు, బట్టలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను ఈ సంవత్సరం సరికొత్తగా జరుపుకుంటున్నందుకు మనసుకు ఎంతో సంతృప్తి కలిగిందని సంస్థ వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధీర యోగి, సౌమ్య, రఘు, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

## 25న నగరంలో 'లవ్ మై ఇండియన్ డాగ్ షో'

**ముషీరాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :**




నగరంలోని మొట్ట మొదటి, పురాతన జంతు సంక్షేమ సంస్థలలో ఒకటైన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ పెంపుడు జంతువుల సంరక్షణ, పోషణలో అగ్రగామి మార్స్ పెట్ కేర్ 'లవ్ మై ఇండియన్ డాగ్ షో' డాగ్ షో మూడో ఎడిషన్ను ఈనెల 25న దోమలగూడలోని చైతన్య విద్యాలయంలో నిర్వహించ బడుతుందని మార్స్ పెట్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బ్లూక్రాస్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, ఛైర్పర్సన్ అమల అక్కినేని, తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పెంపుడు కుక్కల యజమానులకు వారి స్వదేశీ కుక్కల ప్రత్యేకమైన కథలు, సాహసాలను పంచుకోవడానికి ఒక వేదికను అందిస్తుందని తెలిపారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఎం కూకట్ పల్లి, బాలనగర్ మండల కమిటీ**

**బాలానగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :**



సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శ్రీశ్రీ నగర్ సిఐటియు కార్యాలయంలో వాల్ పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొని వారు మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుగా సిపిఐఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరు కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కష్టజీవులు పార్టీ సిపిఐఎం. తెలంగాణ నాలుగవ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదని కొలువలు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తుందని కూలీలు ,అసంఘటిత రంగ కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని కౌలు రైతులకు గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదని వృత్తిదారుల సమస్యలు ఊబిలో కురుకు పోయాయని ఒక్కరేమిటి అన్ని రంగాల ప్రజలు సంక్షోభంలో ఉన్నారని నిరంకశంగా పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు అనేక వాగ్దానాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం మాత్రం కావడం లేదని తెలిపారు. పేదలు తలదాచుకోవడానికి జాగ్రత్త అల్లాడిపోతుంటే ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం అని, నేటికీ అనేక జిల్లాల్లో పోరాడుతున్నదని భూ పోరాటం నడిపిందని ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని నిర్దేశించదని నిర్వాసితులకు అండగా నిలిచిందని లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించిందని, గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచిందని అన్నారు. పోడు సాగుకోసం, అక్కుపత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాలను నిలిచిందని ఆదివాసుల అటవీ హక్కులకై పోరాటం చేసిందని కార్మిక హక్కుల రక్షణ కోసం రైతన్న హామీల అమలు కోసం అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించే ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం వ్యవసాయ కూలీల, కార్మికుల కనీస వేతన చట్టాల అమలు కోసం ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేసి సారథిగా నిలిచిందని సిపిఎం అని అన్నారు. విద్యార్థి, యువజన, మహిళ, మధ్యతరగతి ఉద్యోగులు, మైనార్టీలు అన్ని రంగాల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారద్యం వహించి ప్రజల మధ్య సామరస్యపూరిత వాతావరణాన్ని దెబ్బతీసే మతోన్మాదంపై నికరంగా పోరు చేస్తు, లౌకిక ప్రజస్వామ్య భారతం కోసం పాటుపడుతున్నదని కొనియాడారు. ఈనెల 25 నుంచి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం రాష్ట్ర4 వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. శ్రీను, పి.ధర్మారావు ఎలీషా, నరసింహ, రాములు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా





**- ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**

**- వీరభద్ర స్వామి గుడి నిర్మాణానికి ఒక లక్ష వెయ్యి రూపాయలు విరాళం అందజేత**

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**

వీరభద్ర ఆలయ గుడి నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలం పామేన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఒక లక్ష వెయ్యి రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ ధావల్ గారి గోపాల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా గోనే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. వీరభద్రస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి కోరారు. అనంతరం ప్రతాప్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, కృష్ణ, సుందర్, రఘు, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేసారంలో వైభవంగా ఎల్లమ్మ బోనాలు

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మండల పరిధిలోని కెసారం గ్రామంలో ఎల్లమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు బోనాలతో గ్రామంలో నుంచి అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. బోనాలతో ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు యువకులు కేరింతలతో ఘనంగా బోనాల ఊరేగింపు జరిగింది. బోనాల ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి,అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఊరూవాడా చల్లగా ఉండాలని వర్షాలు కురిపించి ప్రజలను పశు పక్షాలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు తల్లీ అంటూ తల్లిని ప్రార్థించారు. అనంతరం కె ఎస్ రత్నం ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పిరమిడ్/ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**-సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడొద్దు**

**-తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక**

సంగారెడ్డి , జనవరి 21 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సైబర్ సెల్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐపియస్ ఆదేశానుసారం, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో క్రిప్టోకరెన్సీలు, వ్యవసాయ, దుస్తువులు, మూలికలు, ఆరోగ్యం, గృహోపకరణాలు వంటి ఉత్పత్తులను అమ్మడం అనే ముసుగులో అమాయక పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకుని పిరమిడ్/ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాల విపరీతంగా పెరుగుతున్నాయి. సైబర్ మోసగాళ్ళు వాస్తవయం లేని రోజువారీ ఆదాయం లేదా కొత్త సభ్యులను చేరుస్తూ గొలుసు వ్యాపారంలోనికి తీసుకురావడం కమీషన్లు ఇస్తామని హామీ ఇస్తున్నారు, బాధితులను పోంజీ పథకాలలోకి ఆకర్షిస్తూ.. అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా మారుస్తున్నారు. ఇలాంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ వ్యాపారాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రజలు ఇలాంటి మోసపూరిత మల్టీ లెవెల్ మార్కెటింగ్ వ్యాపారాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా హెచ్చరించడం జరుగుతుంది అన్నారు. ఈ తరహా మోసాలు చేసే విధానం: ఈ మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలు నిజమైన, లాభదాయకమైన వ్యాపార కార్యకలాపాలు లేకుండా, పాత పెట్టుబడిదారులకు చెల్లించడానికి కొత్త పెట్టుబడులపై ఆధారపడతాయి. పిరమిడ్ పైభాగంలో ఉన్నవారు మాత్రమే గణనీయమైన ప్రయోజనాలను పొందుతారు, ఎక్కువ మంది పెట్టుబడిదారులు కష్టపడి సంపాదించి, ఇందులో పెట్టుబడి పెట్టి డబ్బును కోల్పోతారు. ఈ పథకాలలో ఎక్కువ శాతం విదేశాలలో పనిచేసే వారు కీలకంగా ఉంటారు., ఇటువంటి నిధులు జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు మళ్లించబడతాయనే ఆందోళనలను పెంచుతున్నాయి.

తీసుకోవలసిన జాగ్రత్తలు:

1.తప్పుడు వాగ్దానాల పట్ల జాగ్రత్త:- లగ్జరీ కార్లు, విదేశీ పర్యటనలు మరియు అధిక రాబడి కేవలం మిమ్మల్ని ఆకర్షించడానికి మోసగాళ్ళు పన్నిన ఉచ్చు అని గుర్తించాలి. - నిజమైన వ్యాపారాలు ఎప్పుడూ రాత్రికి రాత్రే సంపదలు అధిక లాభాలు వాస్తాయని వాగ్దానం చేయవు.

2.కంపెనీ పేర్లు మరియు పథకాలను గుర్తించండి:- మోసగాళ్ళు తరచుగా పెట్టుబడిదారులను మోసం చేయడానికి పేరు పొందిన కంపెనీల పేర్లను దుర్వినియోగం చేస్తారు. - అట్టి కంపెనీని గుర్తించడానికి కంపెనీ యొక్క అధికారిక అవుట్‌లెట్ లేదా కార్యాలయాన్ని సందర్శించండి.

3.చేరింగ్ చైన్‌లను నివారించండి:- ఆదాయం సంపాదించడానికి కొత్త సభ్యులను నియమించుకోవాల్సిన ఏ పథకంలోనూ పెట్టుబడి పెట్టవద్దు.

4.విజ్ఞాపన సెమినార్లు లేదా కార్యక్రమాలకు హాజరు కావద్దు:- మోసగాళ్ళు సంభావ్య పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించడానికి ప్రేరణాత్మక చర్చలు, ఆకట్టుకునే ఈవెంట్‌లు మరియు ప్రెజెంటేషన్‌లను ఉపయోగిస్తారు.

5.సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండండి:- వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ లేదా అటువంటి పథకాలను ప్రోత్సహించే ఇతర సమూహాలలో చేరకుండా ఉండండి. - ఈ ప్లాట్‌ఫారమ్‌లు బాధితులను తారుమారు చేయడానికి మరియు ఉచ్చులోకి లాగడానికి ఉపయోగించబడతాయి.



6.మీ వ్యక్తిగత డేటాను రక్షించుకోండి.:- అటువంటి పథకాలతో అనుసంధానం చేయబడిన అనుమానాస్పద APK ఫైల్‌లు, లింక్‌లు లేదా యాప్‌లపై క్లిక్ చేయవద్దు. - వీటిలో మీ సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడానికి రూపొందించబడిన మాల్వేర్ ఉండవచ్చు.

7.క్రిప్టోకరెన్సీని పూర్తిగా పరిశోధించండి: - విలువలేని క్రిప్టోకరెన్సీలకు కృత్రిమ డిమాండ్‌ను సృష్టించే మోసపూరిత పంప్-అండ్-డంప్ స్కీమ్‌ల గురించి తెలుసుకోండి. - క్రిప్టోకరెన్సీలకు ప్రోత్సహించే, గుర్తించబడిన వినియోగదారులపై కేసులు నమోదు చేయడం జరిగింది.

8.నియంత్రణ వెబ్‌సైట్‌లలో చట్టబద్ధతను క్రాస్-చెక్ చేయండి:- సమ్మతిని నిర్ధారించడానికి MCA (కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ) లేదా SEBI (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) తో పథకాలను ధృవీకరించండి.

9.ధృవీకరణ లేకుండా ఎప్పుడూ డబ్బును డిపాజిట్ చేయవద్దు: - వారి విశ్వసనీయతను పూర్తిగా ధృవీకరించకుండా ఏ వ్యక్తి లేదా ఖాతాకు డబ్బును బదిలీ చేయవద్దు.

10.ఎర్ర జెండాల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఉత్పత్తి లేదా సేవా అమ్మకాల కంటే సభ్యుల నియామకాన్ని నొక్కి చెప్పే ఏదైనా పథకం పిరమిడ్ పథకం కావచ్చు.

11.నిధుల మోసపూరిత వినియోగం: - అటువంటి పథకాలు చట్టవిరుద్ధమైన లేదా దేశ వ్యతిరేక కార్యకలాపాలకు నిధులు సమకూర్చవచ్చని గుర్తుంచుకోండి, ఇది జాతీయ భద్రతకు ముప్పు కలిగిస్తుంది.

12.ఇతరులకు అవగాహన కల్పించండి:- కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఈ మోసాల నుండి కూడా రక్షించబడ్డారని నిర్ధారించుకోవడానికి ప్రమాదాలను చర్చించండి.

13.ఇటువంటి పథకాలలో పెట్టుబడి పెట్టమని ప్రజలను ఆకర్షిస్తున్న నేరస్థులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

14.ఈ తరహా మోసాలలో (సైబర్ క్రిమ్స్) కొన్ని ప్రైవేట్ సంస్థలు యాప్ లను తయారు చేసి, సభ్యులను చేర్పించడం, పెట్టుబడులు పెట్టడం తద్వారా నగదు కొట్టేయడం చేస్తాయి. తస్మాత్ జాగ్రత్త.

15.అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి:- మీ చుట్టూ ప్రక్కల ఏదైనా మోసం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి లేదా 1930 హెల్ప్‌లైన్ లేదా www.cybercrime.gov.in లేదా సైబర్ ఫ్రాడ్ రిజిస్ట్రీ వాట్సాప్ నంబర్ 8712672222లో సమాచారం ఇవ్వండని తెలిపారు.

# ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులది

**-పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలి**

**-సంకల్పం ఉంటే సాధించలేనిది లేదు**

**-కష్టపడి కాదు ఇష్టపడి చదవండి**

**-జేడీ లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఐపీఎస్**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

పిల్లలను సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నాడు శుభం కన్వెన్షన్ లో జరిగినటువంటి పిల్లల భవిష్యత్తు గురించి పరీక్షల్లో మెళుకువలు పరీక్షలు అంటే ఒక పండుగల జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు పిల్లలు ఈ దేశానికి దిక్సూచి లాంటివారని దేశం అభివృద్ధి చెందాలంటే యువత ఎంతో ఎదగాలని ఎంతో కష్టపడాలని నవ యువ సమాజం కోసం పాటుపడాలని దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉంటుందని గుర్తు చేశారు కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి ఈ దేశానికి సేవ చేసే భాగ్యం ప్రతి ఒక్కరికి దక్కాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఎంతో కష్టపడిసి ఉంటుందని అన్నారు ఈ కష్టమే రేపటి భవిష్యత్తుకి పునాది అని అన్నారు




చదువును ఏ విధంగా చదవాలనో వాటి మెలకువలు తెలిపారు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి ఇంజనీర్లుగా డాక్టర్లుగా సైంటిస్టులుగా ఉపాధ్యాయులుగా వివిధ రంగాలలో గొప్ప ఉన్నత స్థాయికి ఎదగాలని పిల్లలందరికీ హితువు చెప్పారు అలాగే పిల్లలు ఏ రంగంలో నైనా ఆసక్తి ఉన్నవారు ఆటలు పాటలు క్రీడలు లలో రాణించాలని అన్నారుఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి ప్రెసిడెంట్ రామ్మూర్తి సెక్రెటరీ రాముడు రెడ్డి జనరల్ సెక్రెటరీ జె వెంకటేష్ రాములు పద్మజ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఫలితాలను ప్రకటించిన ఎన్.హెచ్.సీ ఫుడ్స్

NHC

ముషీరాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :

వ్యవసాయ ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాల ప్రముఖ ఎగుమతిదారు ఎన్. హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్ గత డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికం తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా హోల్ టైమ్ డైరెక్టర్ సత్యం జోషి మాట్లాడుతూ ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పీఏటీ 384 శాతం పెరిగి రూ.208.33 లక్షలకు చేరుకుందని తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో ఎన్.హెచ్.సీ ఫుడ్స్ పనితీరు సవాలుతో కూడిన వాతావరణంలో పనిచేస్తున్నప్పటికీ బలమైన టాప్-లైన్, బాటమ్-లైన్ వృద్ధిని సాధించడంలో దాని అసాధారణ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఉత్పత్తి, మార్కెట్ విస్తరణపై కంపెనీ దృష్టి సారించడం, తయారీ, టెక్నాలజీ, ఆర్ అండ్ డీలో వ్యూహాత్మక పెట్టుబడులతో ఉజ్వల, సుస్థిర భవిష్యత్తుకు బలమైన పునాదిని సృష్టించనుందని తెలిపారు.

# 4వ నేషనల్ ఐస్ కర్లింగ్ పోటీల్లో తెలంగాణాకు రజత పథకాలు

**-కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి**




ముషీరాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :

ఈనెల 17 నుంచి 21 వరకు గుల్మార్గ్, కాశ్మీర్ లో జరిగిన 4వ నేషనల్ ఐస్ కర్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ నుండి సీనియర్ ఉమెన్స్ టీం లో పాల్గొన్న లయన్ వి.వసంత మాధురి, ఎం.నాగ అక్షయ, కునదొడ్డి స్టెల్లా దీపిక, కునాదొడ్డి రచ్చేల్ రజత పతకాలు కైవసం చేసుకున్నారని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి వి.వసంత మాధురి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నుండి బుర్ర మల్లికార్జున పవన్ కుమార్, జి.కృష్ణ మూర్తి, నీలా సాయి సోహాన్ లతో పాటు ఆంధ్రప్రదేశ్, జమ్ముకాశ్మీర్, కర్ణాటక, తమిళనాడు, లడక్, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ మొత్తం 18 రాష్ట్రాల నుండి 300 లకు పైగా పోటీదారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ద్యానిష్, మొహమ్మద్ అర్షద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యాదయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**– పామేన గేట్ నుంచి చన్వెల్లి వరకు రోడ్డు మంజూరు చేయాలని కోరిన గోపాల్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఎమ్మెల్యే సొంత గ్రామమైన చించల్ పేటలో ఆయన నివాసంలో ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి పామేన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పామేన గేటు నుంచి చనువల్లి గ్రామం వరకు రోడ్డు అస్తవ్యస్తంగా గుంతలతో ఉందని ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సనుకులంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పాండు గౌడ్, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి

**– తాసిల్దార్ అజం అలీ**



**కేశంపేట జనవరి 21(ప్రజా జ్యోతి)**

ప్రజాపాలన గ్రామసభల్లో అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చెలుకోవాలని కేశంపేట తాసిల్దార్ అజం అలీ అన్నారు. మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు అధికారులు నిర్వహించారు. గ్రామసభలలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు. కొత్త రేషన్ కార్డులకు 306 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు 124, ఆత్మీయ భరోసా కింద 76 దరఖాస్తులు వచ్చాయి. గ్రామసభలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలపై నిర్లక్ష్యం వద్దు.. సురక్షితమైన డ్రైవింగ్ ముద్దు





**-షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్**
**-జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు**
**-షాద్ నగర్ ఎంవిఐ వాసు ఆధ్వర్యంలో రక్తదానం, కంటి వైద్య శిబిరం**
**-పెద్ద ఎత్తున హాజరైన ఆయా వాహనాల డ్రైవర్లు**
**-రక్తదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, డ్రైవర్లు**
**-రక్తదానానికి సహకరించిన ఎమ్మెల్యే శంకర్, యువసత యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ తదితరులకు ధన్యవాదాలు తెలిపిన అధికారులు**

**నందిగామ, జనవరి 22(ప్రజాజ్యోతి):**

రోడ్లపై తమ వాహనాలు డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యం చేయకూడదని, సురక్షితమైన డ్రైవింగ్ ముఖ్యమని షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు నేతృత్వంలో యువ సత్తా యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రక్తదానం, కంటి వైద్య ఉచిత శిబిరాలను డ్రైవర్లకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో షాద్ నగర్ ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఏడాది సబరాబాద్ పరిధిలో హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపిన 800 మంది మృత్యుపాలు అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం హెల్మెట్ కారణంగా ఇన్ని కుటుంబాలు వీధిన పడాల్సిన అగత్యం ఏర్పడిందని విచారం వ్యక్తం చేశారు. హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడపడం శ్రేయస్కరమని అన్నారు. అదేవిధంగా సీట్ బెల్ట్ పెట్టుకోవడం మంచిదన్నారు. పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం సరికాదు అన్నారు. మైనర్లకు వాహనాలు తల్లిదండ్రులు అప్పజెప్పొద్దని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదకరమని అన్నారు. దేశవ్యాప్తంగా 2 లక్షల 80వేల మంది ప్రతి ఏడాది అనేక ప్రమాదాల వారిని చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంవిఐ వాసు మాట్లాడుతూ.. రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనాలకు సంబంధించి డ్రైవర్లు క్రమం తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. అన్ని పత్రాలు వాహనంలో అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్ తప్పకుండా ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి పరీక్షలు క్రమము తప్పకుండా చేయించుకోవాలని అదేవిధంగా షుగర్ తదితర సుదీర్ఘ వ్యాధుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు రక్తదాన శిబిరం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున డ్రైవర్లు తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచనతో రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ నాయకులు తుపాకుల శేఖర్, సీతారాం, శ్రీహరి గౌడ్ తదితరులు రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువసత యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..ఎల్లప్పుడు డ్రైవర్లు సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని ఇతరుల ప్రాణాలను కూడా రక్షించాల్సిన పూర్తి బాధ్యత వారిపై ఉందన్నారు. గతంలో జరిగిన ఎన్నో ఘోరమైన రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని కంటి ముందే ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. తూచా తప్పకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని ఇన్సూరెన్స్ వగైరా పత్రాలు తప్పకుండా ఉండాలని డ్రైవర్లను కోరారు. పెద్ద ఎత్తున రక్తదానం చేయడానికి తరలివచ్చిన డ్రైవర్లకు కాంగ్రెస్ నాయకులకు లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సీతారాం మాట్లాడుతూ.. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్లకు మహర్దశ చేకూరే విధంగా పనులు చేపడుతున్నారని తెలిపారు. ఓల్డ్ హైవే రోడ్డు ఈ ప్రాంతంలో ప్రమాద భరితంగా ఉన్న సమయంలో ఎమ్మెల్యేగా శంకర్ చొరవతో రోడ్డు పనులు పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోటార్ డ్రైవింగ్ స్కూల్ యజమాని విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డ్రైవర్లు అతి జాగ్రత్తతో వాహనాలు నడపాలని సూచించారు. ఎంతోమంది ప్రాణాలు డ్రైవర్ల చేతిలో ఉంటాయని వాహనాలు నడిపేటప్పుడు ఇలాంటి నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. డ్రైవర్ దశరథం మాట్లాడుతూ.. రోడ్లపై ప్రమాదాల సమయంలో ఎవరైనా గాయపడితే వారిని మానవత దృక్పథంతో సురక్షితంగా ఆసుపత్రికి చేర్పిన సమయంలో పోలీసుల నుండి కొంత ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవత దృక్పథంతో క్షతగాత్రులను రక్షించాలని ఉద్దేశంతో వారిని ఆసుపత్రిలో చేర్పితే పోలీసులు కొందరు తమపై విచారణ చేపట్టడం కేసులో ఇరికించడం లాంటి సమస్యలకు భయపడి కొంత డ్రైవర్లు వెనకడుగు వేస్తున్నారని సదస్సు దృష్టికి తెచ్చారు. దీనిపై ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ స్పందిస్తూ.. ఇప్పుడు నిబంధనలు మారాయని ప్రమాదంలో ఉన్న క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పడం ద్వారా ప్రభుత్వం 5000 రూపాయల రివార్డు కూడా ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ మహమ్మద్ ఫర్హాన్ హనీఫ్, సిబ్బంది వినయ్ కుమార్, సంతోష్ రెడ్డి, రాజేష్, భూపాల్, అశోక్, శ్రీకాంత్, ఎల్ లక్ష్మణ్, విజయేందర్ రెడ్డి, జమీల్, బాగి తదితరులు పాల్గొన్నారు.

# పీఎంజే జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

**ముషీరాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :**



దక్షిణ భారత దేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయిన పీఎంజే జ్యువెల్స్ నిజామాబాద్ లో నూతన షోరూమ్‌ను స్థానిక ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పీఎంజే స్టోర్ హెడ్ వద్ద్యాల కమల్ తో కలసి ప్రారంభించినట్లు పీఎంజే జ్యువెల్స్ తెలంగాణ క్లస్టర్ హెడ్ మహేశ్వరం మదన్ కుమార్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ స్థానిక కస్టమర్ల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని ఈ స్టోర్ ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లతో కూడిన డిజైన్ల విస్తృత ప్రదర్శన ఉంటుందన్నారు. పీఎంజే ఆధ్వర్యంలోని అత్యుత్తమ కలెక్షన్ తో పాటు ఇంతకు ముందు చూడని డిజైనర్ ఆభరణాల శ్రేణి, హ్యాండ్ మేడ్ ఆభరణాల సృజనాత్మకతతో పాటు ప్రాంతీయ సాంస్కృతిక, వివాహ ఆభరణాల ప్రదర్శనే కాకుండా ఆఫీసు, పార్టీ వేర్, సాధారణ రోజువారీ దుస్తులకు తగిన తేలికపాటి క్రియేషన్లు స్టోర్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం**

**- దామరగిద్ద గేటు వద్ద వాహన దారులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ అవగాహన**

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**

ట్రాఫిక్ నియమాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. మంగళవారం చేవెళ్ల మండలం దామరగిద్ద గేటు వద్ద జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాదచారులకు వాహనదారులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సిఐ వెంకటేశం తన సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశం మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ ధరించాలన్నారు. యూటర్న్ చేసేటప్పుడు వెనుక నుండి వస్తున్నా వాహనాలకు మీ యొక్క ఉద్దేశం తెలియజేస్తూ ఇండికేటర్స్ వెయ్యాలన్నారు. మార్నింగ్ వాక్ చేసే వాళ్ళు వీలైనంతవరకు జాతీయ రహదారులు ఉపయోగించవద్దని ఇతర మార్గాలలో నడవాలనీ సూచించారు. రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదని ఒకవేళ బ్రేక్ డౌన్ అయితే వెనుకవైపు ఉన్న రిఫ్లెటీవ్ ట్రయాంగిల్ ను ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించిన వారిని ఎలాంటి



విచారణ పేరుతో పోలీస్ స్టేషన్లో చుట్టూ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అపోహలు చాలామందికి ఉంటాయి కానీ మోటర్ వెహికల్స్ ఆక్ట్ 1988 సెక్షన్ 134 ఏ ప్రకారం రోడ్డు ప్రమాద బారిన పడిన బాధితులను కాపాడినందుకు చట్టపరమైన రక్షణ ఉందన్నారు. విచారణ పేరుతో ఎలాంటి వేధింపులు ఉండవని రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గుడ్ సమ్మరతన్ అవార్డు స్కీం అనే పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకం అక్టోబర్ 15 2021 నుంచి మార్చి 31 2026 వరకు అమలులో ఉంటుందన్నారు. పథకం ప్రకారం రోడ్డు ప్రమాద బాధితులను త్వరగా గోల్డెన్ అవర్లో హాస్పిటల్ చేర్పితే వారికి 25 వేలు నగదు ప్రశంస పత్రం అందించబడుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అశోక్, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి




**- జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్**

**- చేవెళ్ల గ్రామసభలో సంక్షేమ పథకాలకు సంబంధించి నూతన దరఖాస్తుల స్వీకరణ**

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వద్ద ఎంపీడీవో హిమబిందు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మక నాలుగు పథకాలను సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా



ప్రజలకు అవగాహన కోసం తాత్కాలిక జాబితా సిద్ధం చేశామన్నారు. జాబితాలో పేరు లేనివారు అధైర్య పడవద్దని 4 పథకాలకు సంబంధించిన నూతన దరఖాస్తులను 21 నుండి 24 వరకు గ్రామ సభలలో స్వీకరిస్తామన్నారు. జనవరి 26 నుండి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మిగిలిన పథకాలు అందజేస్తామన్నారు. గ్రామసభల ద్వారానే అభ్యర్థులు ఎంపికను నిర్ణయిస్తామన్నారు. ఎవరికైనా ఏలాంటి సందేహాలు ఉంటే గ్రామ కార్యదర్శి గాని మండల అధికారిని గాని సంప్రదించాలని సూచించారు. పాత రేషన్ కార్డు యధావిధంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాల కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సున్నపు వసంతం, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**- సబితా ఇంద్రారెడ్డిని కలిసిన చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు**

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీమంత్రి ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సూచించారు. మంగళవారం చేవెళ్ల బిఆర్ఎస్ నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలలో అమలు చేసేదాకా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రశ్నించాలని సూచించారు. సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని ఎద్దేవ చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత మొదలైందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి సామ నరేందర్ రెడ్డి, గోనె కరుణాకర్ రెడ్డి, శేరి రాజు, హనుమంత్ రెడ్డి, షేక్ ఆరిఫ్ మియా, ఎండి అనీఫ్ మియా, రాములు మాధవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది.

# గ్రామ సబలా లేక కాంగ్రెస్ సబలా

**.... బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప**

**(ప్రజా జ్యోతి) ప్రతినిధి/ జనవరి/21/2025/**



ప్రభుత్వ ప్రవేశ పెట్టె 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు బరోసా కార్యక్రమలపై క్రిష్ణ మండలంలోని చేగుంట, మాగనూర్ మండలంలోని మందిపల్లి లొ నిర్వహించిన గ్రామ సభల్లో వేదిక పై ఎమ్మెల్యే, అధికారుల తో పాటు కాంగ్రెస్ నాయకులు కూడా కూర్చొని ప్రోటోకాల్ కు విరుద్దంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమని తలపించే విదంగా అధికారులు నడుచుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు అధికార ధర్పన్ని వీడి ఎన్ని కల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు వారింపచేసెల ప్రభుత్వం పై ఒత్తిడి చేసి మీ చిత్త సుద్దిని చాటుకోవాలని అన్నారు.అధికారులు ఇలాంటి తప్పిదలు చేయకుండా చూడాలని అన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

**-దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



**అడ్డాకుల, జనవరి 21 (ప్రజా జ్యోతి)**

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం అడ్డాకుల మండలంలోని కందూరు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు సేకరించటం జరిగిందని, ఈ నెల 26 వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. కందూరు గ్రామానికి 100 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కొత్త పెన్షన్ లు ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ తహసీల్దార్ మధుసూదన్ గౌడ్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపిఓ విజయకుమార్, నాయకులు నాగిరెడ్డి, జగదీశ్వర్, లక్ష్మీనారాయణ, విజయమోహన్ రెడ్డి, శ్రీహరి, నాగార్జున రెడ్డి, తిరుపతయ్య యాదవ్, కారెడ్డి దేవేందర్ రెడ్డి, దోనూర్ హేమవర్ధన్ రెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, దశరథ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, వేగనాథ్, పరుషరాములు, శకుంతలమ్మ, బుచ్చన్న గౌడ్,రాములు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్షీరలింగేశ్వర జాతర సౌకర్యాలు, కల్పించి

**-వైభోగంగా జరిపిన ఎమ్మెల్యేకి, కృతజ్ఞతలు..మండల యూత్ అధ్యక్షుడు షేక్ సర్వరాజు**

(ప్రజా జ్యోతి) ప్రతినిధి/జనవరి/21/2025



కృష్ణ గ్రామ శ్రీ క్షీరలింగేశ్వర స్వామి జాతరకు నిధులు కేటాయించి ఎన్నడూ లేని విధంగా రోడ్లు , పరిశుభ్రత , పారిశుధ్యం, స్ట్రీట్ లైట్లు , ద్వారం విద్యుతాలంకరణ చేయించి మరియు నది వరకు ఊరు బయట నుంచి బైపాస్ రోడ్డు వేయించి ఎన్నడూ లేని విధంగా , గత ప్రభుత్వంలో ఇలా ఏ MLA కూడా ఇంత అద్భుతంగా చేయలిని స్థితి , జాతరు వచ్చే భక్తులకు ఎట్వంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలుగా సౌకర్యాలను కల్పించి జాతరను అంగరంగా వైభవంగా జరిపిన మన మక్తల్ శాసనసభ్యులు గౌరవ శ్రీ దా? వాకిటి శ్రీహరి గారికి సమస్త కృష్ణ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## రైతు వేదికలో గ్రామ సభలు నిర్వహించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



(ప్రజా జ్యోతి)/ప్రతినిధి/ జనవరి/21/2025/

కృష్ణ మండలం చేగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన లో భాగంగా గ్రామసభలో మక్తల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గంలో, ఉమ్మడి పాలమూరు జిల్లాలో గత పది సంవత్సరాలలోఎంతో అభివృద్ధి నోచుకోలేదు కృష్ణా మండలంలోని వివిధ గ్రామాలలో రహదారులు లేక వివిధ గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినా తర్వాత కృష్ణ మండలానికి వివిధ గ్రామాలకు సిసి రోడ్లు వెయ్యడం జరిగింది . కృష్ణా మండలంలో తాగునీటికి ఇబ్బంది ఉంటే చేతి పంపుల ద్వారా నీళ్లను అందించడం జరిగింది నేడు ఈ వేదికదార తెలియజేస్తున్నాను గత ప్రభుత్వాలు రేషన్ కార్డులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉంటే మన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ప్రతి ఒక్కరు ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి ఏ గ్రామాను ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న గత ప్రభుత్వాలు ఆనాదు ఈనాడు ఏనాడైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలను కానీ ఉచిత బస్సు ప్రయాణం కానీ 500 కు గ్యాస్ సిలిండర్ కానీ 200 యూనిట్ల కరెంటు రైతులకు వడ్ల బోనస్ మిగతా మిగతా ఇవ్వడానికి మన కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కృష్ణా మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు రైతులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దు



**– జిల్లా కలెక్టర్ చేవెళ్ల ఎంపీకి వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**



చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):

మున్సిపాలిటీలో ఊరెళ్ళ గ్రామాన్ని విలీనం చేయొద్దని గ్రామస్తులు అన్నారు.మంగళవారం ఊరెళ్ళ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ఊరెళ్ళ గ్రామం వ్యవసాయ ఆధారిత గ్రామమని పట్టణీకరణకు అనుకూలంగా ఉండదని అన్నారు. గ్రామంలో ప్రజలంతా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామంలో దాదాపు 300 మంది ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు చేసుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ తో ప్రజలు ఉపాధి పథకాన్ని కోల్పోతారన్నారు. గ్రామ పంచాయతీల ద్వారాన్ని గ్రామం అభివృద్ధి చెందుతుందని మున్సిపాలిటీ లో ఊరేళ్ల గ్రామ విలీన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. చేవెళ్లను ఆనుకొని ఉన్న కందవాడ పలుగుట్ట మల్లారెడ్డి గూడ పామేన గ్రామాలను మున్సిపాలిటీలో కల్పకుండా రాజకీయ ఒత్తిళ్లకులోనై మా గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడం జరుగుతుందని అన్నారు.చేవెళ్లకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊరెళ్లను నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం విలీనం చేయాలనడం ప్రజలను ఇబ్బంది పెట్టడమేనని అన్నారు. కావున గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపొద్దని కలెక్టర్ ను ఎంపీని కలిసి గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి శ్రీనివాస్, ఉబ్బటి బీరప్ప, క్యాసాని కరుణాకర్, క్యాసాని పవన్ తండ్రి విఠలయ్య, క్యాసాని శ్రావన్ తండ్రి పాండు, బండ్ల బాస్కర్, కరుణాకర్, శ్రీకాంత్, క్యాసాని రంజిత్, కరికె సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ది



**-గుడిపల్లి గ్రామసభలలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్, జనవరి 21 ప్రజా జ్యోతి

ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలైన ఇందిర్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.దేశంలో మొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ కూలి రైతులకు 12 వేల రూపాయలు,రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందని,ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులో ఉందని,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,ఆరోగ్యశ్రీ ని 5 నుండి 10 లక్షలకు పెంచడం,అదేవిధంగా రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ చేయడం జరిగిందని ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని,సన్న వడ్లకు 500 బోనస్ తో పాటు గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్న పథకాలతో పాటు ఈ నెలలోనే మరో 4 కొత్త పథకాలు ప్రారంభం కానున్నాయని,ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయ న్నారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# గ్రామసభల పేరుతో స్థానిక ఎన్నికలకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం

**– బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు**

**వనపర్తి, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జాబితా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రైతు భరోసాల లబ్ధిదారుల ప్రకటన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుండి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు, వార్డు సభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాలను తలపించే విధంగా ఉన్నాయని ఎక్కడ కూడా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తీవ్రంగా విమర్శించారు. వనపర్తి మండలంలోని చిట్యాల మేజర్ గ్రామపంచాయతీ గా ఉందని 2743 ఓటర్లు 4000 పైచిలుకు జనాభా కలిగిన గ్రామంలో కేవలం 24 రేషన్ కార్డులను సివిల్ సప్లై, రెవెన్యూ విభాగం ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. తొమ్మిదేళు ్లగా రేషన్ కార్డులకై వందలాది కుటుంబాలు నిరీక్షణ చేస్తున్నారని, రైతు కూలీలకు 15వేలు ఆత్మీయ భరోసానిస్తానన్న కాంగ్రెస్ షరతుల పేరుతో 747 ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగి ఉంటే కేవలం 44 మందిని అర్హులుగా గుర్తించారన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రజాపాలన సందర్భంగా 862 మంది దరఖాస్తు చేసుకుంటే వాటిలో కేవలం 64 మంది తమకు నచ్చిన వారిని ఎంపిక చేశారని నాలుగు పథకాలకు పూర్తి జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తే మొదటి విడత రెండో విడత మూడో విడత అని సమాధానం దాటవేస్తున్నారని గ్రామ సభలలో మహిళలు రైతులు మహాలక్ష్మి పథకంలో 200500 కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం వృద్ధులకు 4000 ఆసరా పెన్షన్ పై నిలదీస్తున్నారని ఏ



గ్రామంలో కూడా 100% రుణమాఫీ కాలేదని ఆరు గ్యారెంటీ ల మాటున 421 అబద్ధపు హామీలకు ఎగిరెగిరి కాంగ్రెస్కు ఓట్లు వేసిన ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో వెంటపడి తరుముతారని కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం









**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, (టౌన్ )జనవరి 21 ప్రజా జ్యోతి**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల మరియు పట్టణ లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరూ ముందుగా తన దృష్టికి తీసుకువస్తే ఎక్కడ మెరుగైన సేవలు అందుతాయో వాటి వివరాలు తెలుపడంతో పాటు మెరుగైన వైద్యం అందే వరకు చర్యలు తీసుకుంటామన్నారు.గతంలో ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పొందేందుకు నెలల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని,కానీ వైద్యులుగా తనకు రోగులు బాధలు తెలుసని ప్రధానక్రమంగా ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు,ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగే వరకు తాను పనిచేస్తానని నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని రకాలుగా అభివృద్ధి పరచడంతో పాటు ప్రతి ఒక్కరికి వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటయ్య,కౌన్సిలర్లు జక్కా రాజ్ కుమార్,నరేంద్ర, ఎండి.నిజాముద్దీన్, ముత్యాల్ రెడ్డి,బాదం నరేందర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా పథకాల అమలు

**– ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి లబ్ధి**

**– ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**




**వనపర్తి, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాల అమలు జరుగుతోందని నేడు నిర్వహించే గ్రామ సభల్లోను పార్టీలకతీతంగానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దమందడి మండలం దొడగుంటపల్లి చిన్నమండలి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మా పేరు జాబితాలో లేదని మాకు లబ్ధి చేకూరాదని అధైర్యం అవసరం లేదని ఈ కార్యక్రమం ఏడాది పొడవునా నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటుందని, గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పీటీసి వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ వరలక్ష్మి చంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు భార్గవి రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, చిన్న మందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, గ్రామ నాయకులు అశోక్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కొర్రపాటి సుదర్శన్, శేఖర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, జె శ్రీనివాస్ రెడ్డి, గోవిందరెడ్డి, పి వెంకట్ రెడ్డి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు కోసమే ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభ



**(ప్రజా జ్యోతి)/ప్రతినిధి/జనవరి/21/2025/**

కృష్ణ:ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు కృష్ణ మండలం పరిధిలోని గుడేబల్లూర్,గురుజాల్, ఖాన్ దొడ్డి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.ఈ సభల్లో ఎంపీడీఓ జానయ్యా మాట్లాడుతు పేదలు, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.దరఖాస్తు చేసుకొని వారు మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ సభల్లో ఎంపీడీవో జానయ్య, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఏఈవో రవి, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి, చెవిటోళ్ల తిమ్మరాజు (తిమ్ము), ప్రజాప్రతినిధులు అధికారులు మహిళలు రైతులు, , ప్రజలు, ఏఎస్ఐ సురేందర్ బాబు, పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

**-జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం.**





**నర్వ మండలం,జనవరి - 21(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని నారాయణ పేట జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం పేర్కొన్నారు.మంగళవారం నర్వ మండలంలోని పెద్ద కడ్మూర్ గ్రామం లో నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం మాట్లాడుతూ......రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100శాతం అందుతాయని,ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంపిడిఓ శ్రీనివాస్,ఎంపిఓ రాఘవేంద్ర,రెవెన్యూ అధికారులు, పంచాయతీ,ఇతర వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాయికోడ్ లో గ్రామ సభ

**ప్రజా జ్యోతి నర్వ మండలం,జనవరి 21**

నేడు ఉదయం 10 గంటలకు మన గ్రామం లోని రైతు వేదిక వద్ద గ్రామ సభల సభను నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అర్హుల జాబితా మీద చర్చించడం జరుగుతుంది.అదేవిధంగా రేషన్ కార్డులు లేని వారి నుండి కొత్త రేషన్ కార్డుల జారీ కోసం నేటి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. కనుక గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు, మహిళలు,యువతి, యువకులకు,వివిధ కమిటీ సభ్యులు సకాలం లో హాజరై గ్రామ సభను విజయవంతం చేయాలన్నారు.

# ప్రజల సందేహాలను ఉన్నత అధికారులు అడిగి తెలుసుకోవాలి







**-సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**-ఉప్పునుంతల గ్రామపంచాయతీ ,అచ్చంపేట మున్సిపాలిటీ 7వ వార్డు, లో గ్రామసభ నిర్వహణ**

**నాగర్ కర్నూల్ జనవరి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



గ్రామ సభల్లో ప్రజల సందేహాలను ఉన్నత అధికారులు అడిగి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధాత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారంగ్రామసభకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌స్పష్టం చేశారు. గ్రామ సభ లో భాగంగాఉప్పునుంతలగ్రామపంచాయతీ , అచ్చంపేట మున్సిపాలిటీ 7వ వార్డు, సభలో ఏర్పాటుచేసిన గ్రామసభకు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జనవరి 26వ తేదీన ప్రవేశపెట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హులైన వారిని, అనర్హులైన వారిని గుర్తించేందుకు గ్రామసభ నిర్వహించినట్లు, రేషన్ కార్డుకు సంబంధించి గతంలో దరఖాస్తు చేయనీ వారి నుండి గ్రామసభ ద్వారా అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యంతో , వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించి గ్రామ సభ ద్వారా తెలియజేస్తున్నట్లు సూచించారు. అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసిన వ్యవసాయ కూలీల కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో రూపొందించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామ సభలో ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్‌రావు అచ్చంపేట ఆర్డిఓ మాధవి, మండల స్పెషల్ ఆఫీసర్ చందులాల్, ఉప్పునుంతల తాహసిల్దార్ ప్రమీల , స్పెషల్ ఆఫీసర్ రమేష్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్శ్యాంసుందర్ ,తదితరులు పాల్గొన్నారు

# పురపాలక సంఘం పరిధిలో ప్రజా పాలన వార్డు సభలు

**పరిగి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ముసాయిదా జాబితా ఆమోదంపై చర్చ అలాగే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పరిగి పట్టణ కేంద్రంలోని 2వ వార్డ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ అర్చన రవికుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మైపాల్, మాణిక్యం, రామకృష్ణ, పురపాలక అధికారులు మేనేజర్ నరేష్ కుమార్, దశరథం, జగన్నాథ్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ప్రజా చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికిన బీచుపల్లి రామాంజనేయులు ముదిరాజ్





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)జనవరి 21:**

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కేంద్రం పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి లో ముదిరాజుల ప్రజా చైతన్య యాత్ర చేస్తున్న డాక్టర్ శివ ముదిరాజ్ బృందానికి బీచుపల్లి లో రామాంజనేయులు సుజాత ముదిరాజుల ఆధ్వర్యంలో వారికి హారతి పట్టి,పూలమాల శాలువాతో సన్మానం చేసి వాయిద్యం తో ఘన స్వాగతం పలికి శ్రీ బీచుపల్లిఆంజనేయస్వామి దగ్గర ప్రత్యేక పూజలు జరిపించి వారికి స్వామి వారి యొక్క తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్రంలో అత్యధిక జనాభా గల ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏ గా మార్చాలని,ముదిరాజులకు రాజకీయ చైతన్యం కల్పించాలని,సామాజిక న్యాయం కల్పించాలి,ముదిరాజు కార్పొరేషన్ రెండు కోట్లకు కేటాయించాలని. బీచుపల్లిఆంజనేయస్వామి సన్నిధికి రావడం చాలా సంతోషకరం ముదిరాజులందరూ చైతన్యమయ్యి ప్రతి గ్రామంలో పల్లె పల్లెలో కదిలి మనము ఒకటై మన హక్కులను సాధించుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బీచుపల్లి పంచాయతీ ముది రాజు లు టీ,నాగరాజు,తెలుగు వెంకటన్న,మారమునగాల సత్యనారాయణ, మన్యంకొండ,హొటల్ పర్ష, చొప్పరి శేఖర్, స్వాములు ముదిరాజ్, మద్దిలేటి,సుజాత,అక్షర పాల్గొనడం జరిగింది.

## ఫిబ్రవరి 7న జరిగే వేయి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**కొడంగల్ జనవరి 21 ప్రజా జ్యోతి న్యూస్:**

మంగళవారం ఉదయం 10 గంటలకు కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని , రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లోఎమ్మార్పీఎస్ మరియు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 4 మండలలు కొడంగల్, దౌల్తాబాద్, బొమ్మరాస్ పెట్, దుద్యాల మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సభ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్, అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు యు. రమేష్ బాబు,మాజీ సర్పంచ్ రమేష్ బాబు, డీవీఎంసి మెంబర్ దస్తప్ప, మాజీ జెడ్పిటిసి పకిరప్ప అంబేద్కర్ వాది దాము, ఉపాధ్యాయులు మైలారం బసప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేయి గొంతులు -లక్షల డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని కొడంగల్ నియోజకవర్గ%శీ% వివిధ మండలల ప్రజలు ఊరువాడ ఏకమై సామూహికంగా డప్పులు, వాయిద్యాలతో వేయిలమందితోలి కొడంగల్ నియోజకవర్గ%శీ% నుండి తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ స్థాయిలో వేయి గొంతులు-లక్ష డప్పుల సంసిద్ధత కార్యనిర్వహణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మాదిగలు మాదిగ ఉప కులాలు ఐక్యమత్యంతో



%ూదీజణ% వర్గీకరణ సాధించే దిశగా అందరు ప్రయాణించాలని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వివిధా మండలాల, గ్రామాల ముఖ్య కార్యకర్తలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసి, జడ్పిటిసిలు, పార్టీలకు అతీతంగా హైదరాబాదులో వేయి గొంతుకలు-లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవి, గాయకులు మాసాని వెంకటయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్కప్ప, అంజి మాదిగలు,ఎమ్మార్పీఎస్ బొమ్మరేస్ పెట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, నీటూరు దస్తప్ప, ఎర్రన్ పల్లి వెంకటప్ప, రాము, బాబు, గుర్రాల అశోక్,కస్తూర్ పల్లి అశోక్, ధర్మపురి అశోక్, మాజీ ఉపసర్పంచ్ పర్సాపూర్ మొగలప్ప, చిన్నయ్య, లక్ష్మప్ప, శేరి సాయిలు, గోక పసలవాదు అశోక్, సునీల్, సాయికుమార్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెట్టిన నిబంధనలు కాదు.. పరిస్థితులు చూడండి

**-నిజమైన పేదలకు న్యాయం చేయండి**

**-పార్టీలు కాదు అర్హతలు చూసి జాబితాలో చేర్చండి**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 21 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నవపేట్ మండల్ ఎం.పీ.ఓ బద్రి నాయక్,కొత్తపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ బుచ్చయ్య,చౌడాపూర్ మండల రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ప్రారంభమయ్యాయి.ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్రం ప్రభుత్వం ఈ నెల 24 వరకు గ్రామ,వార్డు సభలు నిర్వహిస్తున్నది.ఈ సందర్భంగా నాలుగు పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించడంతోపాటు లబ్ధిదారులను ఎంపిక చేయనుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాలపై గ్రామ సభల్లో ఆరుగ్యారంటీల అమలుపై అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు.ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు,వార్డు సభలు గందరగోళం మధ్య




కొనసాగుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ,లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు,అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది.కాగా గ్రామ సభలో ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కొన్ని మాత్రమే ఆన్లైన్ చేసి మిగతా దరఖాస్తులను గాలికి వదిలేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గ్రామంలో ఉన్న అసలైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదని గ్రామస్తులు అధికారులను అడగగా గ్రామ సభలో గ్రామస్తులకు పొంతన లేని సమాధానం చెప్పడం జరిగింది.

# నిరుపేదలకే సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 21 :**



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు జనవరి 26 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల జాబితా కొరకు 21వ తేదీ నుండి గ్రామాలలో జరుగుతున్న గ్రామసభలలో అధికారులు అర్హులైన లబ్ధిదారులును గుర్తించి ప్రకటన చేస్తున్న సందర్భంగా వారితో పాటు అనర్హులుగా గుర్తించిన వారు కూడా వారి యొక్క అప్లికేషన్ ను మరల తహసిల్దార్ కార్యాలయంలో కానీ గ్రామపంచాయతీలలో,గ్రామ సభలలో అప్లికేషన్లను మరల అందించగలరని వివిధ గ్రామాల ప్రజలకు సూచించడం జరిగింది. ఇలాంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు నిరంతర ప్రక్రియగా కొనసాగించడం జరుగుతుందని ఎవరు అపోహ పడకూడదని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్ అన్నారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి):**



సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిదిలో ఎన్నపల్లి 32 వ వార్డు నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న వార్డు సభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని అదనపు కలెక్టరు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేసారు. ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వార్డు ప్రజలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఆశ అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

**– వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి.ప్రశాంత్ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి):**



ఆశ అత్యాశ లే సైబర్ నేరగాళ్ల ఆయుధాలని వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి ప్రశాంత్ రెడ్డి అన్నారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని అన్నారు. ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని అన్నారు. మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకూడదని తెలిపారు. తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దని. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. ఆలస్యం విషం అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి అని హితవు పలికారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్



**బొంరాస్ పేట,జనవరి 21 (ప్రజా జ్యోతి):**

విద్యార్థి కేంద్రంగా బోధన జరగాలని ఎఫ్ఎల్ఎన్ ఫౌండర్ అండ్ స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఐ.వి సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం,గుణించటాలు వంటి అంశాలను విద్యార్థులకు నేర్పించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా దృశ్య,శ్రవణ మధ్యమాలను ఉపయోగిస్తూ ఆసక్తి కలిగించేలా బోధించాలని, ఇంగ్లీష్ పై విద్యార్థులు పట్టు సాధించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిలాల్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ నవీన్ కుమార్, జీవన్ కుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# నిరంతరంగా సంక్షేమ పథకాలు అమలు






**– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి):**

సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండలం గొట్టి ముక్కుల గ్రామం రైతు వేదిక నందు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలను స్వీకరిస్తామన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. గ్రామ సభలో మండల తహసీల్దార్ లక్ష్మి నారాయణ, పంచాయతీ సెక్రటరీ మధుకర్ రెడ్డి, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ





**– జిల్లాలో పర్యటించనున్న తెలంగాణ ఏపీ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మెడోస్**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి):**

ఈనెల 21 నుండి జిల్లాలో మూడు రోజులపాటు 23వ తేదీ వరకు భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభాగం సీనియర్ ప్రాంతీయ సంచాలకులు( సీనియర్ రీజినల్ డైరెక్టర్ ) డాక్టర్ అనురాధ మెడోస్ పర్యటించనున్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలును పర్యవేక్షించడానికి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తో పాటు ప్రోగ్రాం అధికారులతో జిల్లాలో అమలు అవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం అమలు, అందుకు సంబంధించిన నిధుల విడుదల, ఖర్చులు వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు మరియు వాటి ఫలితాలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తో పాటు డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించడం జరిగింది. ఇంకా రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించి ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ఆసుపత్రి, ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్ లలో కొన్నింటిని తనిఖీ చేయనున్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం...అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం






- నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- నియోజకవర్గానికి 90 కోట్ల రూపాయలు రైతు భరోసా
- రైతుల ఖాతాలో 26 నుండి జమ

**-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**పరిగి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

ప్రజాపాలన గ్రామసభ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో అధికారులు ఈ నెల 26వ తేదీ నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వివరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సకాలంలో ఇందిరమ్మండ్లు రేషన్ కార్డులు అదేవిధంగా వ్యవసాయ యోగ్యమైన భూముల ప్రతి ఎకరాకు 12000 చొప్పున సంవత్సరానికి మొదటి విడతగా 6000 రూపాయలను ఈనెల 29 నుండి చెల్లిస్తారని, భూమిలేని కౌలు రైతులకు ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసి ఉన్న కూలీలకు 6000 రూపాయలను మొదటి విడతగా సంవత్సరానికి 12,000 రూపాయలను వారి ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు. గడిసింగాపూర్ గ్రామానికి కోటి 50 లక్షల రూపాయల రైతు భరోసా వస్తుందని తెలిపారు. నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు మంజూరు అయ్యాయని పారదర్శకంగా లబ్ధిదారులకు మంజూరు చేసి పంపిణీ చేస్తాం అని, పరిగి నియోజకవర్గానికి 90 కోట్ల రూపాయలు రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాలో 26 నుండి జమ చేస్తామని తెలిపారు. అర్హుల జాబితాలో లేనటువంటి ప్రతి ఒక్కరూ గ్రామసభలో కానీ మండల కేంద్రంలో అర్హులు అయినవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళాలకు ఉచిత బస్సు, రుణమాఫీ, ఉచిత కరెంటు, 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, లాంటి పథకాలు ఇచ్చామని తెలిపారు. గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు 100 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు మంజూరు అయిందని టెండర్లు పిలిచామని త్వరలో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా హౌసింగ్ డైరెక్టర్ కృష్ణ, ఆర్డీవో, యంపిడివో, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి వైస్ చైర్మన్ అయోబ్ పీసీసీ మెంబర్ నరసింహ రావు జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ మాజీ వియంపిపి సత్యనారాయణ వెంకటరాములు కుదుములు వెంకటేష్ మాణిక్యం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**- జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 21(ప్రజా జ్యోతి):**



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి,సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వికారాబాద్ పోలీసుల ఆధ్వర్యం లో కొండా బాల కృష్ణ రెడ్డి పంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జరిగింది. అన్ని శాఖల సమన్వయంతో వికారాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యను, పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల(బ్లాక్ స్పాట్స్ )ను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు, ఆటో డ్రైవర్లు, పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు. అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిటిఐ పి. వెంకట్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి , ఎంవిఐ జోసెఫ్ , వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న

**-తాహశీల్దార్ వెంకటేష్**

**బషీరాబాద్ జనవరి 21 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజుమైల్వార్, కంసాన్పల్లి (బి )ప్రజా పాలన గ్రామసభల్లో తహసిల్దార్ వెంకటేష్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాల భాగంగా లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ప్రజా పాలనలో ఇంతకు ముందు దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగార్జున రెడ్డి, నరసింహారెడ్డి గ్రామ కార్యదర్శులు మాజీ సర్పంచ్ వెంకటయ్య , బిచ్చిరెడ్డి, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ సిపిఎస్ ఇయూ కేలండర్ ఆవిష్కరణ

**-ఝరాసంగం ఎస్సై నరేష్**



**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంఘం మండలంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ని ఝరాసంగం ఎస్సై నరేష్ చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై అమృత్ మాట్లాడుతూ 2004 నుండి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయు లకు అమలు అవుతున్న ఈ కాంట్రి బ్యూటరీ పెన్షన్ సిస్టంను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ పునరద్దరించాలని అన్నారు. ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో ఉద్యోగ ఉపాధ్యాయులు రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పెన్షన్ బెనిఫిట్స్ ఉండవు,, వృద్ధాప్యంలో భద్రత కరువై ఈపాటికే రిటైర్మెంట్ అయిన ఎంతోమంది ఉద్యోగ ఉపాధ్యాయులను చూస్తే అది స్పష్టం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి 2 లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబా లు వెలుగులు నింపాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు, సురేష్, శ్రీరామ్,నారాయణ, పాండు,నిర్మల, నాగభూషణం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపింది బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్:**

వికలాంగుల యోగక్షేమాలు చూసి వారికి అండగా నిలిచింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలం అబ్బేంద గ్రామంలో ఓ కార్యక్రమానికి వెళ్లిన మాజీ శాసనసభ్యులు,ఆ గ్రామానికి చెందిన ఆయన వీరాభిమాని వికలాంగుడు అయినటువంటి ఎర్రోళ్ల ప్రశాంత్ ఆత్మీయంగా కలిసి వారి బాధలను మాజీ ఎమ్మెల్యే వివరించారు..అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో వికలాంగులకు పింఛన్ 500 నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దానిని 4016 కు పెంచిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 4016 వేల రూపాయలు ఉన్న పింఛన్ ని 6000 వేల రూపాయలకు పెంచుతామని చెప్పి ఎన్నికలు జరిగి సంవత్సరం దాటిపోతున్న ఇప్పటివరకు 6000 వేల రూపాయలు కాదు కదా మీకు ఇచ్చే 4016 రూపాయలు కూడా రెండు నెలలు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు..రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుదర్శన్, ఉప సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపీటీసీలు మల్లన్న సాగర్, సంజీవ్ నాయకులు మల్లారెడ్డి, యేసు, నర్సింలు, నాంగి యేసు,సునీల్,మధు, లక్ష్మయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్:**

నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మద్వర్ గ్రామ పంచాయతీ లో మంగళవారం ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకమందే విధంగా మా ప్రభుత్వం మరియు నేను కృషి చేస్తానని అన్నారు. మరియు గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు అని అన్నారు.గత ప్రభుత్వం కానీ మా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రజలకు అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిపక్ష నాయకుల వలలో పడకూడదని వాళ్లు అనవసరంగా ప్రజలకు రెచ్చగొడతారని, వారికి చేయడం చేతకాదు చేసే వారిని కూడా చేయనివ్వరని మండిపడ్డారు. మా ప్రభుత్వం నిబద్ధతతో కూడిన ప్రభుత్వం కాబట్టి ఇచ్చిన మాట తప్పకుండా అన్ని వాగ్దానాలు నెరవేరుస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాటు ఆర్డిఓ అశోక్ చక్రవర్తి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితర ఉన్నతాధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తహెర్ అలీ, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి ,రామ గౌడ్, శివరాజ్ నారాయణఖేడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సంగమేశ్వర్ నారాయణ, సాయిలు, మరియు మాధవార్ గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీలో చేరిన అంగన్వాడీ టీచర్లు

**-వారి సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తాం**

**ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి**



**నారాయణఖేడ్**

అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఈరోజు ఏఐటీయూసీ లో అంగన్వాడీ టీచర్లు చేరడం జరిగింది అంగన్వాడీ టీచర్ల సమస్యల ఏఐటియుసి పోరాటం సిద్ధంగా ఉందన్నారు ఏఐటీయూసీలో చేరడాన్ని ఏఐటీయూసీ నాయకత్వం సాగ తీస్తుందన్నారు చేరికలో అంగన్వాడి టీచర్లు నిర్మల విద్యావతి రేఖ సంగీత పుణ్యవతి బసమ్మ సమాధానం గంగుబాయి దత్తమ్మ లలితా బాయ్ మూడు సెక్టార్లకు సంబంధించిన అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం





**-ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు ఇంద్రమ్మ ఇల్లు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం.**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి**

**బషీరాబాద్ (జనవరి 21) ప్రజా జ్యోతి**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి అన్నారు.వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో మంగళవారం రోజు దామర్ చెడ్. వాల్యానాయక్ తాండ, మైల్వార్ ,హ్యాంక్య నాయక్ తాండ,కుప్పన్ కోట్, కంసన్ పల్లి,నవాంద్గి, ఖాసీంపూర్ గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ , మాట్లాడుతూ రేషన్ కార్డ్ రాని వాళ్లకు మళ్లీ మీ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిలకు దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. మరియు అరులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కొంతమంది రైతులకు రుణమాఫీ కానటువంటి వారు ఎటువంటి ఇబ్బందులకు గురి కావొద్దు. ప్రతి ఒక్క లబ్ధిదారుని ఏదైనా సమస్యలు ఉంటే బ్యాంకు అధికారుల దగ్గరికి వెళ్లి రుణామాపి కాని వారికి ఒక లిస్టు తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు. పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా పథకం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎకరాకు 6000 వేల సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని అన్నారు. ఎలాంటి సాగుభూమి లేకుండా 2023- 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన కుటుంబాల అర్హత ఉన్నవారికి రెండు విడతల్లో 12 వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలో పేరు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరిస్తామని , రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లొ ఎంపీడీవో విజయ్ కుమార్. స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,పంచాయతీ కార్యదర్శి అంజూమ్. ఏఎంసీడైరెక్టర్ కె నరేష్. మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ నర్సి రెడ్డి. గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలో రస భసలు ...

**- పోలీస్ బందోబస్తు తో ప్రజా పాలన గ్రామసభలు**

**- ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు నిరాకరణ**

**- స్థానిక ఎన్నికలే దృష్టిలో పెట్టుకొని కమిటీ సభ్యులు ఇచ్చిన పేర్లే నమోదు**

**- పలు గ్రామాల్లో గ్రామసభలను అడ్డుకున్న గ్రామాల ప్రజలు**

**మనోహరాబాద్, జనవరి 21 ( ప్రజా జ్యోతి )**



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో రసబసగా మారాయి. మంగళవారం, ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించగా ఇందులో భాగంగా పలు అంశాలు ప్రజలకు తెలియజేయడానికి గ్రామసభలలో స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు పలు వినతులు చదివి వినిపించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు అంశాలను ప్రజల ముందుకు తీసుకొస్తే అందులో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా, చదివి ప్రజలకు వినిపించారు. ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకంలో గుంట భూమి లేని వారికి జాతీయ ఉపాధి హామీ 20 రోజులు పని చేసిన వారికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో డాబా బంగ్లాలు ఉన్న వారికే ఇందిరమ్మ ఆత్మ భరోసా పథకంలో పేర్లు పొందుపరచడంతో గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు రసభసగా మారాయి. ఇదిలా ఉండగా గుంట భూమిలేని ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మ భరోసా రేషన్ కార్డులు రాయాల్సిన అధికారులే ప్రభుత్వం ఇటీవల ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేసిన వారితో కుమ్మక్కై స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కమిటీ సభ్యులు చెప్పిందే వేదంగా రాసి గ్రామసభలు రసభసగా మారాయని పలు గ్రామాల ప్రజలు అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నిజమైన నిరుపేదలకు పథకాలు అందేలా చూడకపోతే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్ చేస్తారని అధికారులపై గ్రామాల మహిళలు టిఆర్ఎస్ నాయకులు అధికారులపై మండిపడ్డారు. ప్రజా పాలన గ్రామసభకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐదుగురు కమిటీ సభ్యులు రాకపోవడం పలువురు మధ్య చర్చనీయాంశంగా మారింది దీనికంత కారణం వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అధికారులతో కుమ్మకయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. నిజమైన నిరుపేదలకు మళ్లీ సర్వే చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మండల వ్యాప్తంగా ప్రజా పాలన గ్రామ సభలు ప్రారంభం

**బొంరాస్ పేట, జనవరి 21(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ కోసం నిర్వహించిన గ్రామసభలు మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, బుర్రి తండా,చౌదర్పల్లి, మూడుమామిళ్ల తాండా, టేకులగడ్డ తండా, కుబ్యానాయక్ తండ, మదనపల్లి తండా, సాలిండాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రశాంతంగా కొనసాగాయి. గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు . అయితే ఈనెల 24 వరకు గ్రామసభలు కొనసాగనున్నాయి. ఈనెల 26న అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు అందజేయనున్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ పీఎఫ్ జమచేయని అధికారులు

**-తక్షణమే చెల్లించాలి పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలి, కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**-మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయం ముట్టడి సీఐటీయూ**

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ )**




పట్టణంలో గల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పీఎఫ్ చెల్లించ కుండా అధికారు లు నిర్లక్ష్యం వ్యవహరించడాన్ని నివ సిస్తూ, వెంటనే పిఎఫ్ ను జమ చేయాలనీ పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని ఇందిరమ్మ పథకంలో భాగంగా కార్మికు లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ నెలల తరబడి పిఎఫ్ డబ్బులను చెల్లించ కుండా గతంలో ఇచ్చిన హామీని సైతం కమిషనర్ అమలు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరైనది కాదని తక్షణమే పిఎఫ్ డబ్బులు జమ చేయా లని పెండింగ్లో ఉన్న జీతాలను ప్రభుత్వం విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని,ఇందిరమ్మ పథకంలో భాగంగా అర్హులైన పేద కార్మికు లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) నాయకులు యశోదమ్మ సంజీవ్ పాండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆపార్ కేజీ నుంచి పిజీ వరకు వన్ నేషన్ వన్ స్టూడెంట్ కార్డు

**-మండల విద్యాధికారి సత్యనారాయణ**

కొల్చారం ( ప్రజాజ్యోతి)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేటలో మంగళవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్ చే ఆపార్ జనరేషన్ పై అవగాహన కల్పించడం జరిగిందని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 5110 విద్యార్థులకు గాను 1337 మంది విద్యార్థులకు చేయడం జరిగిందని మిగతా విద్యార్థులకు కూడా ఆపార్ జనరేట్ చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి తెలియజేశారు. ఇందుకోసం తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆధార్ కార్డులు విద్యార్థుల వివరాలు తప్పుగా ఉన్నట్లయితే ఆధార్ సెంటర్ కి వెళ్లి తప్పులు సవరించుకోవాలని సూచించారు, ప్రస్తుతం విద్య శాఖ తరపున ఆధార్ సెంటర్ ని ప్రాథమిక పాఠశాల చిన్న ఘనపూర్ లో ఉందని ఈ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఆపార్ అనేది ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీని సూచిస్తుంది , ఇది భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించబడిన ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ. 2020 కొత్త జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన 'వన్ నేషన్, వన్ స్టూడెంట్ ఐడి' కార్యక్రమం.ఇది విద్యార్థులకు జీవితకాల గుర్తింపు వ్యవస్థ. ఇది ప్రీ-ప్రైమరీ విద్య నుండి ఉన్నత చదువుల వరకు అకడమిక్ పురోగతిని ట్రాకింగ్ చేయడానికి ఉపయోగపడుతుంది. ప్రతి విద్యార్థి విద్యా క్రెడిట్‌లు మరియు సర్టిఫికెట్‌లను సురక్షితంగా నిల్వ చేసే డిజిటల్ రిపోజిటరీ అయిన అకడమిక్ బ్యాంక్ క్రెడిట్( ఎబిసి) కి



అనుసంధానించబడిన ప్రత్యేకమైన ఆపార్ ఐడిని అందుకుంటారు.ఆపార్ ఐడినిస్కోర్ కార్డ్, మార్క్‌షీట్‌లు, గ్రేడ్‌షీట్, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్‌లు సహ-పాఠ్యాంశ సాఫల్యాలతో సహా విద్యార్థులు వారి అన్ని విద్యాపరమైన క్రెడిట్‌లను డిజిటల్‌గా నిల్వ చేయడానికి, నిర్వహించడానికి మరియు యాక్సెస్ చేయడానికి ప్రత్యేకమైన 12-అంకెల కోడ్ సహాయం చేస్తుంది. ఈ ఐడి విద్య పర్యావరణ వ్యవస్థలో విద్యార్థికి శాశ్వత డిజిటల్ గుర్తింపుగా పనిచేస్తుంది.భౌతిక రికార్డులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.ముఖ్య లక్షణాలు మరియు కార్యాచరణ ప్రతి విద్యార్థికి ప్రత్యేక ఐడి ప్రతి విద్యార్థి ఎడ్యుకేషనల్ క్రెడిట్‌లు మరియు సర్టిఫికేట్‌లను నిల్వ చేయడానికి మరియు నిర్వహించడానికి ప్రత్యేకమైన ఆపార్ ఐడిని అందుకుంటారు.అకడమిక్ క్రెడిట్ బదిలీ విద్యార్థులు పాఠశాలలను బదిలీ చేసినప్పుడు, భౌతిక బదిలీ సర్టిఫికేట్లు లేదా డాక్యుమెంటేషన్ అవసరాన్ని తొలగిస్తూ ఆపార్ లో నిల్వ చేయబడిన డేటా సంస్థల మధ్య సజావుగా మారవచ్చు.స్వచ్ఛంద ఆధార్ అనుసంధానం: విద్యార్థులు తమ సమాచారాన్ని ఆధార్‌ని ఉపయోగించి ధృవీకరించడానికి ఎంచుకోవచ్చు, ఇది కేవలం ప్రమాణీకరణ కోసం మాత్రమే ఉపయోగించబడుతుంది. మైనర్‌ల కోసం, ఆధార్ ఆధారిత ధృవీకరణ కోసం తల్లిదండ్రుల సమ్మతి అవసరం అని అన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

**-అందోల్-జోగిపేట మున్సిపల్ కమీషనర్ కు బిఆర్ఎస్ నాయకుల వినతి**

**అందోలు, జనవరి21 (ప్రజాజ్యోతి):**

అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలో రేషన్ కార్డుల మరియు ఇందిరమ్మ ఇండ్ల కొరకు జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేసారు. వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణ కొరకు నిర్వహిస్తున్న సభలు ప్రజలు అందరికీ తెలియ చేసి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులు అయిన వారికీ రేషన్ కార్డులు మంజూరు అయ్యేవిదంగా చొరవ చూపాలని కోరారు. వార్డు సభల్లో ప్రజాప్రతినిధులతో పాటు అన్ని పక్షాల నాయకులు పాల్గొనే విధంగా చూడాలని, వార్డు సభల్లో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన పోరపొచ్చాలు లేకుండా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామహౌడ్, మాజి ఎఎంసీ చైర్మన్ డి బి నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, నాగరత్నం



గౌడ్, తుపాకుల సునిల్ కుమార్, షఖిల్, పెండ గోపాల్, ఖలీల్, ఆకుల శంకర్, మహేష్ యాదవ్, బిర్ల శంకర్, వూస నాగరాజు, నాయికోటి అశోక్, దిలిఫ్ జైన్, గోరె, రఫిక్, రమణ, తాలుకా నాగరాజు, వహీద్, పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఐ.ఎం. పార్టీ బలోపేతానికి కృషి

**-కార్వాన్ ఎమ్మెల్యే మొహిద్దిన్ కౌసర్.**



**కల్హే ర్. 21. జనవరి.టప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణంలో ఎం.ఐ.ఎం.పార్టీ కార్యాలయాన్ని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తల పట్టుదల అమోఘమైనదని ప్రతి మండల కేంద్రం గ్రామంలో. బలహీన బడుగు వర్గాల. సన్న కారు. చిన్న కారు. రైతులకు.. వారి మంచి చెడులను గుర్తించి ముందుండి సాయం చేస్తున్న పార్టీ కార్యకర్తలకు అభినందించారు. తమ పార్టీ సెక్యూర్ పార్టీ సెక్యూలర్ పార్టీ. అందరికీ కలుపుకొని పనిచేస్తున్న పార్టీ అని తెలిపారు. నారాయణఖేడ్ ఎం.ఐ.ఎం.పార్టీ అధ్యక్షులు మోహీద్ పటేల్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్కు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంఐఎ నాయకులు పార్టీ అభిమాన కార్యకర్తలు. ప్రముఖ న్యాయ కోవిదులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ కేంద్రాన్ని సందర్శించిన. డీ.ఈ.వో.వెంకటేశ్వర్లు

**కల్హే ర్. 21. జనవరి:ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులలు కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకొని, సమావేశాలలో బోధిస్తున్న అనుకరణ పద్ధతులను విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధన చేయాలని . తెలపడం జరిగింది కార్యక్రమంలో ఎం.ఈ.వో. శ్రీనివాస్, పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం, ఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నరు.

# బుధవారం 22.01.2025 మ.1గంటలకు మన్మర్రి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది

**-గ్రామ సభలో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలి మన్మర్రి గ్రామ సెక్రెటరీ శివకుమార్**

**షాబాద్ ప్రజా జ్యోతి(21.1.2025)**



షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పతకలైన రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు కు సంబంధించిన పథకాల పై రేపు మధ్యానం 1 గంటలకు గ్రామ సభ సమావేశం జరుగుతుంది మన గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుంది మాజీ సర్పంచులు, మాజీ డిప్యూటీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ,ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పాల్గొనాలని సెక్రెటరీ శివకుమార్ మీడియాకు తెలిపారు....

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 21( ప్రజా జ్యోతి)**




అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ మండలం తారామతి పేట గ్రామానికి చెందిన చేగూరి బాలయ్య(56) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం సాయంత్రం 7:30 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి మరుసటి రోజు తెల్లవారిన ఇంటికి చేరుకోలేదు. భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతకడం ప్రారంభించగా తారామతి పేట గ్రామ శివారు ప్రాంతం సర్వే నెంబరు 216,217 లో తాడు సాయంతో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉన్న స్థితిలో కనిపించాడు.మృతుని కుమారుడు చేగూరి శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# సంక్షేమ పథకాలపై గ్రామాల్లో మొదటిరోజు గ్రామసభలు

**-పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు**



**యాచారం, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని గ్రామసభల అధికారులు పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకై గ్రామాల్లో అధికారులు మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వచించారు. మొదటి రోజుగా నందివనపర్తి, నజ్దిక్ సింగారం, మంతన్ గౌరెల్లి, అయ్యవారిగూడా, కేసితండా, మల్కీజుగూడ గ్రామాలలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో గ్రామసభల ప్రారంభానికి ముందు ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని అధికారులు అన్నారు. గ్రామ సభల్లో పార్టీల నాయకులు ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులందరికీ సంక్షేమ పథకాల మేలు చేకూరుతుందని అధికారులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప, మండల వ్యవసాయ అధికారి రఘునాథ్, ఇతర మండల స్థాయి అధికారులతో పాటు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పాజిటివ్ థింకింగ్ ద్వారా లక్ష్యాలు సులువుగా సాదించవచ్చు





**-విద్యార్తులు కొత్త విషయాల గురించిన అన్వేషణ, ఆసక్తి పెంచుకోవాలి.**

**-గొప్పవారి జీవితచరిత్రలు చదవడం ద్వారా ప్రేరణ పొందాలి**

**-మర్వెల్లి పాఠశాల పూర్వ విద్యార్థులు నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో మోటివేషినల్ స్పీకర్ కొంకా రాజేశ్వర్**

**అందోలు, జనవరి21 (ప్రజాజ్యోతి):**

విద్యార్థులు పాజిటివ్ థింకింగ్ అలవరుచుకోవాలని తద్వారా ఉన్నత లక్ష్యాల సాధనలో తోటివారితో పోటీపడాలని, చిన్న చిన్న లక్ష్యాలు సాధిస్తూ నిరంతరం వ్యక్తిగత ప్రేరణ పొందడం ద్వారా చదువులో ఉత్తమంగా రాణించాలని వ్యక్తిత్వ వికాస సదస్సులో మోటివేషినల్ స్పీకర్ కొంకా రాజేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందోలు మండలం మర్వెల్లి లోని ఓ ఫంక్షన్ హాలులో మంగళవారం మరువెల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కొంకా రాజేశ్వర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు నిరంతరం జ్ఞానార్జన కోసం తపన పడాలని, తోటి వారితో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, పాజిటివ్ థింకింగ్ పెంపొందించుకోవాలని తద్వారా లక్ష్యాల సాధన సుగమమవుతుందని సూచించారు. గొప్ప వారి జీవిత చరిత్రలు చదవడం అలవరుచుకోవాలని వాటి ద్వారా ప్రేరణ పొందాలని అన్నారు. చదువులో ప్రేరణ ఎనర్జీ డ్రింక్ లాంటిదని ప్రేరణ పొందడం ద్వారా వ్యక్తిత్వం వికసిస్తుందని అన్నారు. పాఠశాల దశ నుంచి ఒక ఖచ్చితమైన లక్ష్యం కోసం, ఆ లక్ష్య సాధన దిశగా నిరంతర పయనం సాగాలని సూచించారు. మంచి చెడుల వివేచనతో సమాజ హితమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ మంచి వ్యక్తులుగా తమను తాము తీర్చిదిద్దుకొనుటకు కొనుటకు ప్రతి ఒక్క విద్యార్థి ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో అడ్వకేట్ సంగమేశ్వర్, రిటైర్డ్ సిఆర్పిఎఫ్ ఉద్యోగి విశ్వేశ్వర్, విజయరావు, స్కూల్ హెడమాస్టర్ పి నాగిరెడ్డి, నర్సింలు, పాఠశాల పూర్వ విద్యార్థులు విశ్వేశ్వర్, ప్రభాకర్, నాగరాజు, ఖలీల్, రాములు, ప్రభాకర్, విట్టల్, బస్వరాజ్, సంగమేశ్వర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలు

**-గ్రామాలలో ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-తహసీల్దార్ గౌతమ్ కుమార్**



**మొయినాబాద్ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అయినటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీలో నిమిత్తం ఎవరికైనా ఏవైనా సందేహాలు ఉన్నా ఎవరైనా పథకాల కొరకు పేర్లు నమోదు కాని వారు తిరిగి 21 తేది నుండి 24 వరకు అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకొని ప్రభుత్వ పథకాలలో భాగ్య స్వాములు అవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించే అర్హత కలిగిన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తో పాటు, వ్యవసాయ అధికారులు, అనిల్ , యెన్కెపల్లి స్పెషల్ ఆఫీసర్ ఆశాజ్యోతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, మాధవి ,రంజిత్ , ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఎలగని సత్యనారాయణ గౌడ్, అల్లం వెంకటేష్ గౌడ్. తలారి బిక్షపతి ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, న్యాలాటి మెహన్. కుమ్మరి సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంగని మల్లేష్, కుమార్. ముదిగొండ సురేష్ యాదవ్, రాజేష్ గౌడ్, పెండ్యాల మల్లేష్, మల్లేష్, సునీల్, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల పై కొండకల్ గ్రామం లో మొదటి రోజు గ్రామ సభ

**-రేషన్ కార్డులు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**శంకర్ పల్లి జనవరి 21( ప్రజా జ్యోతి)**





శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో లో మొదటి రోజు గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు.గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలపై మంగళవారం మొదటి రోజు గ్రామ సభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, రేషన్ కార్డు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని నిరుపేద కుటుంబాలకు ఈరోజు నుంచీ రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరిస్తుంది .ఈ సందర్బంగా, ఎంపీవో గిరిరాజు మాట్లాడుతూ, ఇది గ్రామాల వారికి చాలా గొప్ప అవకాశం. 23 వ తేదీ వరకు మొత్తం గ్రామాల్లో ఈ సభలు కొనసాగుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు పథకాల వివరాలు తెలియజేసి, వారి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.గ్రామ సభలు లబ్దదాయకమైన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వారి అవసరాలు మరియు ప్రతిపత్తి తగ్గడం వంటి అంశాలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించే అవకాశం కల్పిస్తాయ అని ఎంపీవో గిరి రాజు తెలిపారు. కొత్తగా రేషన్ కార్డుకు దరఖాస్తు పెట్టుకోవలసిన వారు ఈ ఫామ్ లో రాసి ఆధార్ కార్డులు జిరాక్స్ జత చేసి గ్రామపంచాయతీలో ఇవ్వవలని అన్నారు ఈ కార్యక్రమంలో శంకరపల్లి మున్సిపాలిటీ అధికారులు కొండకల్ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ సభలో అత్యుత్సాహం ప్రదర్శించిన ఎస్సై





**- ముడిమ్యాలలో 'గ్రామసభ'లో ఘటన**

**- వీడియో తీసిన విలేకరి ఫోన్ గుంజుకునేందుకు యత్నం**

**చేవెళ్ల జనవరి 21(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం ఆరుగ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలో చేవెళ్ల ఎస్సై సంతోష్ రెడ్డి ఉపాధి హామీ డబ్బులు అడిగిన వ్యక్తి పట్ల అత్యుత్సాహం ప్రదర్శించాడు. పంచాయతీ కార్యదర్శిని నిలదీసిన వ్యక్తిని ఆపి తీసుకెళ్లి లోపల వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇదంతా వీడియో తీస్తున్న విలేకరి ఫోన్ గుంజుకునేందుకు యత్నించారు. చేవెళ్ల మండలం ముడిమ్యాలలో ఎంఈవో, గ్రామ స్పెషలాఫీసర్ పురందేశ్వర్, సెక్రటరీ షమీమ్ సుల్తానా ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులు పేర్లు చదవి వినిపించారు. అనంతరం కూలీలకు రూ.12 వేలు ఇచ్చే ఆత్మీయ భరోసా గురించి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన వారికి ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. అయితే గ్రామానికి చెందిన యంజాల మల్లేశ్ తాము ఇటీవల ఉపాధి హామీ కింద గ్రామ నర్సరీలో పనులు చేశామని ఆ డబ్బులు ఇంకా రాలేవని సెక్రటరీని నిలదీశాడు. అధికారులు ఆమె బ్యాంక్ స్టేట్ మెంట్ తీసుకొస్తే చెక్ చేసి వేస్తామని సమాధానం ఇచ్చారు. దీంతో మల్లేశ్ తాను ఇప్పటికే రెండు మూడు సార్లు స్టేట్మెంట్ ఇచ్చానని, డబ్బులు రాలేవని చెప్పారు. ఈ విషయంలో ఇద్దరికి వాగ్వాదం జరగగా.. ఎస్సై కలుగజేసుకొని అతన్ని తీసుకెళ్లి లోపల వేసి సాయంత్రం వదిలిపెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ క్రమంలో సమావేశంతో పాటు ఈ ఘటనను కూడా విడియో తీస్తున్న " విలేకరి ఫోన్ గుంజుకునేందుకు యత్నించాడు. గ్రామస్తులు ఎంత మందిని లోపల వేస్తారు.. చేసిన కష్టం డబ్బులను అధికారులను అడుగొద్దా.. రిపోర్టర్ల ఫోన్లు గుంజుకునేదేంది..? అని నిలదీయగా ఎస్ ఐ వెనక్కి తగ్గారు. ఇదే సభలో గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాజామోయినుద్దీన్ సైతం గ్రామవార్డుల్లో వీధి లైట్లు రావడం లేదని, పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా లేదని, సెక్రటరీని నిలదీశారు. ఇతిన్ని కూడా ఎస్సై అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎక్కువ మాట్లాడుతున్నావు... ముందస్తు చర్య తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమస్యల గురించి మాట్లాడకుంటే సభ ఎందుకని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు.

# ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు అమలు





**-జనవరి 26న 4 పథకాలు ప్రారంభం**

**-అర్హులైన పేదవారికి మొదటి ప్రాధాన్యత**

**-ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

**-జాబితాలో పేరు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చు**

**-పట్టణంలో వార్డు సభలు.. గ్రామాలలో గ్రామసభలు**

**హుస్నాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై మంగళవారం పట్టణంలోని 1వ వార్డు నుండి 5వ వార్డుల వరకు వార్డు సభలు, హుస్నాబాద్ మండలంలోని బంజరుపల్లి, మిర్జాపూర్, ఉమ్మాపూర్, గాంధీనగర్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. గత ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను, హామీలను విజయవంతంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ నేపథ్యంలోనే జనవరి 26న ప్రారంభంచనున్న 4 పథకాల లబ్ధిదారులను ఎన్నుకోవడం జరుగుతుంది.లబ్ధిదారుల ఎంపికలో పేద ప్రజలకే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నారు. గ్రామసభలో ఏర్పాటు ద్వారా లబ్ధిదారుల ఎంపికలో సంబంధిత అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని ఒకటో వార్డు కస్తూర్బా కాలనీ కమ్యూనిటీ హాల్ లో ప్రజా పాలనలో భాగంగా వార్డు సభ నిర్వహించి రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ చదివి వినిపించారు. లిస్టులో పేరు రాని వారు, సభకు హాజరు కాలేని వారు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. పథకాల అమలులో భాగంగా ఆయా గ్రామాలలో గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్ లు, వార్డు ఆఫీసర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఈ ప్రాంతాల్లో కరెంటు సరఫరా కట్



**యాచారం, జనవరి 21 (ప్రజాజ్యోతి):**

కరెంటు సరఫరా అంతరాయానికి విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఇన్చార్జి ఎఈ జీవన్ రెడ్డి మంగళవారం తెలిపారు. 33 కెవి నల్లవెల్లి, 33 కెవి మంథన్ గౌరెల్లి సబ్ స్టేషన్ పరిదిలో విద్యుత్తు తీగలకు తగిలే చెట్ల కొమ్మల తొలగింపుతోపాటు విద్యుత్ మరమత్తుల నేపథ్యంలో నేడు కరెంటు సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు తెలిపారు. మాల్, నల్లవెల్లి, నల్లవెల్లి తండా, మంథన్ గౌరెల్లి, మంథన్ గౌడ్, బాను తండా గ్రామాలకు గ్రామాల పరిదిలో ఉన్న గృహాలకు, కోళ్లఫారాలు, వ్యవసాయ క్షేత్రాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం నియామకం




**హుస్నాబాద్, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం ను మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని సివి రామన్ స్కూల్ లో నూతన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, ఇతర రాష్ట్ర బాధ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నాగిడి నరసింహారెడ్డి, కార్యదర్శిగా సత్తు మహిపాల్ రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్ రెడ్డి నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికార్లు కాయిత నారాయణరెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, స్టేట్ ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాలపురం సుభాష్, స్టేట్ జాయింట్ సెక్రటరీ యాదిగిరి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాజేందర్, ఈసి మెంబర్ అంజయ్య, మండల సెక్రెటరీ శైలెందర్, ట్రస్మా నాయకులు రవీందర్, విజయ్, సురేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, జగదీష్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో సభలు కాలయాపన సభలు

**-కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సభలు, గ్రామసభలు, వార్డు సభలు అంటూ కాలయాపన చేసిన తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజా పాలన సభలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు ఇప్పటివరకు మంజూరు చేయకుండా.. పక్కన పెట్టి ఇప్పుడు మళ్లీ దరఖాస్తు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజా పాలన, వార్డు సభలలో వచ్చిన ప్రతి దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఇందిరమ్మ ఇండ్లకు గాని, రేషన్ కార్డులో గాని అనర్హులుగా గుర్తించిన వారిని ఎందుకు అనర్హుల్గా గుర్తించారు అనేది సభలో చెప్పాలన్నారు. అనర్హులను అర్హులుగా అర్హులను అనర్హులుగా ప్రకటించారని., వీటిని మార్చకపోతే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మణిదీప్ రెడ్డి, పెర్క బాబు, సంతోష్ పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి డి నుండి ఏ లో చేర్చాలి

**-ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్రకు మిడ్జిల్ లో ఘన స్వాగతం**



**జడ్చర్ల జనవరి 21 (ప్రజా జ్యోతి)**




ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చాలంటూ శివ ముదిరాజ్ చేపడుతున్న ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర నియోజకవర్గంలోని మంగళవారం రోజు మిడ్జిల్ మండల కేంద్రానికి చేరుకుంది దీంతో మండల కేంద్రంలో మండల ముదిరాజులు శివ బృందానికి ఘనస్వాగతం పలికారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేచి నివాళు లర్పించారు అనంతరం యాత్రను ఉద్దేశించి బస్సు యాత్ర చేపడుతున్న శివ ముదిరాజ్ మండల ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏలోకి మార్చకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను సామాజిక వెనుకబడి తనం రాజకీయ వెనుకబాటుతనం గురించి వివరిస్తూ వాటిని రూపుమాపాలని ఉద్దేశంతో బస్సుయాత్ర చేపడుతున్నామని ఈ యాత్రకు ముదిరాజ్ యువకుల తోడ్పాటు ఎంతో కీలకమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ బస్సు యాత్రకు మండల ముదిరాజ్ సంఘం నాయకులతో పాటు వివిధ సంఘాలు సంఘీభావం తెలిపాయి ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల నాయకులు ఎడ్ల శంకర్ పల్లె తిరుపతి పట్నం జంగయ్య బండారి ప్రశాంత్ జక్కుల బచ్చయ్య రాము రామకృష్ణ శ్రీను పట్నం తిరుపతయ్య మల్లేష్ అంజయ్య అరవింద తో పాటు ఈ బస్సు చేపడుతున్న బ్రహ్మం సాయికిరణ్ ముదిరాజ్ మహేష్ బాబు దశరథం మురళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ధనికులకే

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూజల వెంకటేశ్వరరావు**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



అనేకమంది అర్హులైన నిరుపేదలు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే వారి పేర్లు ఎంపిక జాబితాలో లేకపోవడం బాధాకరమని తాను ఎలాంటి దరఖాస్తు చేసుకోకుండానే నా పేరు ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్ తో సహా రేషన్ కార్డు ఎంపిక జాబితాలో ఉండడం దురదృష్టకరంగా భావిస్తున్నానని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పూజల వెంకటేశ్వరరావు అన్నారు మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సంవత్సరానికి తన కుటుంబ సభ్యుల తో కలిపి సంవత్సరానికి రూ 50 లక్షలు ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్న తనకు రేషన్ కార్డు మంజూరు చేయడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వం పనితనానికి నిదర్శనం అన్నారు. ఈ ప్రభుత్వంలో నిరుపేదలకు లబ్ధి చేకూరే దానికన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ధనికులకే చెందుతాయాని అనడానికి తనకు రేషన్ కార్డు మంజూరు చేయడమే నిదర్శనమన్నారు. సిద్దిపేట మున్సిపల్ అధికారులు రూపొందించిన జాబితాలో 1754 సీరియల్ నెంబర్ పై తన పేరు నమోదయి ఉన్న మంజూరు పత్రాన్ని చూపించారు. తాను మునిసిపల్ వైస్ చైర్మన్ గా తన భార్య మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవంలో అనేకమందికి రేషన్ కార్డులు అంత్యోదయ కార్డులు ఇప్పించిన సందర్భాలు ఉన్నాయని తన చేతిలో అధికారం అవకాశం ఉన్నప్పుడే రేషన్ కార్డు మంజూరు చేసుకోలేదని అలాంటిది ప్రభుత్వానికే పన్ను చెల్లిస్తున్న నాకు రేషన్ కార్డు కావాలని దరఖాస్తు ఎలా చేసుకుంటానని ప్రభుత్వాన్ని నిలదీశారు తనకు సమాజంలో ఉన్న పలుకుబడిని పరువును తగ్గించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం తన పేరును రేషన్ కార్డు మంజూరు జాబితాలో నమోదు చేసిందని మండిపడ్డారు. ఈ అంశంపై న్యాయ నిపుణుల సలహా తీసుకొని పరువు నష్ట ధావ నమోదు చేస్తానని చెప్పారు. పేదల కోసం ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు పనిచేయాలని సలహా ఇచ్చారు.

# రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఒక మాట.

**-అధికారంలోకి వచ్చాక ఒక మాట**

**-రాయపోల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి**

**రాయపోల్ జనవరి 21 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలలో పేదోళ్లకు ఇవ్వకుండా ఊరికి సంబంధంలేని పేర్లను గ్రామాలలో గ్రామసభలో వారి పేర్లు రావడం, గ్రామాలలో ఉన్న అసలైన పేదవారికి ప్రభుత్వ సహాయం అందకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు ఎక్కడ పోయినాయి కుల గణన సర్వే ఎటుపాయే ఇప్పుడు ప్రజాపాలన గ్రామసభల డ్రామాలు దేనికోసం. 5గా ప్రజలను గోల్మాల్ చేయడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు పథకాలు అందించడం ఉత్తమాటేనా... అని అన్నారు. గ్రామ సభలో చదివిన జాబితాలోని ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రైతు కూలీలకు ఇచ్చే భరోసా కొత్త రేషన్ కార్డులు అందరికి వస్తాయా? లేక గ్రామసభ వరకే సంతోషం పరిమితం అవుతుందా? రానివారికి తీసుకొనే దరఖాస్తులు చెత్తబుట్టలోకేనా వారికి ఇచ్చేది ఉందా తేటతెల్లం చేయాలని స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని గ్రామాలలో జరుగుతున్న గ్రామ సభలో హాజరైన ప్రజలను చూస్తే బాదేశిందని అన్నారు. ఎన్నో రోజులుగా కొత్త రేషన్ కార్డుకు, ఇండ్లకు, కొత్త పింఛన్ కు, రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఇస్తానని చెప్పిన 12.వేల భృతికోసం, దరఖాస్తులు చేసుకొని ఎదురుచూపులు చూస్తున్న ప్రజలకు నిరాశే మిగిలింది మళ్ళీ దరఖాస్తులు పెట్టుకోవడానికే పరిమితం కావడం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భూమిలేని నిరుపేదలకు ఇస్తానని చెప్పి కేవలం ఈజిఎస్ లేబర్ కార్డు ఉన్నవారికే పరిమితం చేయడంతో భూమిలేని జాబ్ కార్డు లేని చాలామంది నిరుపేదలు ప్రభుత్వ భరోసాను అందుకోలేక మిగిలిపోతు ఆవేదన చెందుతున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదాకా ఒకమాట ప్రభుత్వం వచ్చాక మరొమాట అన్నట్టుగా గత ప్రభుత్వానికి తీసిపోనివిధంగా తయారైందని అన్నారు. ఏం మారింది ఏం మారింది అంటే గులాబీ కండువా పోయి మూడు రంగుల కండవా వచ్చింది తప్ప మరి ఏమి మారలేదు. పేదోళ్లకు న్యాయం చేద్దామన్న ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని, ఇంటింటికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని ఫొటోలు తీసి నేడు గ్రామసభలో చదివిన జాబితాలో వారి పెరులేనివారే ఎక్కువ సంఖ్యలో ఉండడం చాలామంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వనీతిని ఎండగడుతూ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనా అర్హులైన ప్రతిఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు కొత్త పింఛన్లు భూమిలేని నిరుపేదలకు అందరికి ప్రభుత్వ ఆసరా అందించాలని కోరారు.



# సర్వేలోఅధికారులకు నిరసన సెగ లు

**నంగునూరు( ప్రజా జ్యోతి)**

నంగునూరు మండలంలోని. పాలమాకుల. తిమ్మాయిపల్లి. గట్ల మల్యాల ముండ్రాయి, పాలమాకుల కోనాయిపల్లి, సంతోష్ నగర్ పలు గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు ఆత్మీయంగా ఇందిరమ్మ భరోసా పలు స్కీములకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామసభలు ఏర్పాటుచేసి లబ్ధిదారుల లిస్టును గ్రామ సభలో చదవడం జరిగింది లిస్టులో లేనివారు అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగింది ముండ్రాయి,తిమ్మాయిపల్లి గ్రామంలోని గ్రామసభల్లో 110 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టు చదవడంతో అందులో ఇందిరమ్మ ఇళ్లలో నిజమైన అర్హులైన నిరుపేద కుటుంబాలకు లబ్ధిదారుల ఎంపికలు లిస్టులో పేరు రాకపోవడంతో అధికారులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను, గ్రామస్తులు నిలదీయడం జరిగింది విషయం తెలుసుకొని జిల్లా పంచాయతీ దేవికి దేవి తిమ్మాయపల్లి గ్రామ సభకు చేరుకోని నిజమైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లాలలో అవకాశం కల్పిస్తామని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు ఈ



కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవికి దేవి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, శంకర్, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపీ ఓ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ ఏఈవోలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-లబ్ధిదారులు అర్హుల జాబితాలో లేకుంటే ప్రజా పాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చు :- ఎంపీడీఓ లక్ష్మీ దేవమ్మ**

**తిమ్మాజిపేట జనవరి 21 (ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు అర్హులైన వారికి అందుతాయని ఎంపీడీవో లక్ష్మీ దేవమ్మ అన్నారు. మంగళవారం రోజు మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయం లో నిర్వహించిన గ్రామ సభకు డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 వ నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వర్తిస్తుందని ఆమె తెలిపారు. ఇళ్లు, కాలనీలుగా మారిన భూములు, గుట్టలతో సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించినట్లు ఆమె తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఎంపీడీవో అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని,వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని ఆమె గ్రామస్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో అధికారి కమల్ కుమార్,ఏఇవో నాజ్మిన్ బేగం,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు నాయకులు, శ్రీనివాస్ బహదూర్, లక్ష్మీనారాయణ,షేక్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలను నిర్వహించడం జరిగింది

**- ప్రతి ఒక్కరూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి.సబ్ కలెక్టర్.**

**మోమిన్ పేట జనవరి 21 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఒక్కొకటిగా అమలు చేయడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా మదనపు కలెక్టర్ తెలిపారతెలిపామండల కేంద్రంలో గల మేకోనం పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల రైతుల పట్ల ఎప్పుడు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని సంక్షేమ పలాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలని ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఇప్పటికే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 500 కే గ్యాస్ పది లక్షల వరకు రాజు గాంధీ ఆరోగ్యశ్రీ ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఇవే కాకుండా రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇంకా రేషన్ కార్డు లు లేనివారికి కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డులో పేర్లను చేర్చుట మరియు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు స్ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని అనే మరో నాలుగు పథకాలను ఈ నెల 24న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని ఇందుకోసమే ఈ గ్రామసభలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కావున గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఎంపీడీవో విజయలక్ష్మి తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి వ్యవసాయ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## కోహెడ గ్రామ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు




**కోహెడ, జనవరి 21 (ప్రజా జ్యోతి):**

కోహెడ గ్రామ సభలో ప్రభుత్వ హామీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రైతు భరోసా, భూమిలేని నిరుపేదల సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని స్థానికులు విమర్శించారు. జాబితా ఆధారంగా అసంతృప్తి: గ్రామ సభలో అధికారులచే చదివిన జాబితాలో చాలా మంది అర్హుల పేర్లు లేకపోవడంతో ప్రజల నమ్మకానికి గండిపడింది. కొత్త దరఖాస్తులు మాత్రమే స్వీకరించడం, హామీల అమలులో ప్రగతి లేకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది. కొన్నేళ్లుగా ప్రభుత్వ పథకాల కోసం వేచిచూస్తున్న వారు నిరాశ చెందారు. బీజేపీ నేతల విమర్శలు: బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ, "ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నా, గ్రామ సభలు కేవలం కొత్త దరఖాస్తులు స్వీకరించే వేదికలుగానే మారాయి. గతంలో ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలి," అని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు: 1. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందించాలి. 2. భూమిలేని నిరుపేదలకు ఇళ్లు అందించాలి. 3. రైతు భరోసా, పింఛన్లను అర్హులకు అందించాలి. ప్రజా ప్రశ్నలు: గ్రామ సభలు ప్రజా సంక్షేమానికి మద్దతుగా ఉంటాయా లేక కేవలం ప్రచార డ్రామాలుగా మిగిలిపోతాయా అనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా మారింది. "ప్రజాపాలనలో పారదర్శకత అవసరం. ప్రతి అర్హుడికి న్యాయం జరగాలని కోరుకుంటున్నాం," అని ప్రజలు అభిప్రాయపడ్డారు. చర్చకు దారితీస్తోంది: ప్రజల అసంతృప్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిఫలమవుతుందా లేదా ప్రజలు తమ న్యాయమైన హక్కుల కోసం మరింత పోరాడాల్సి వస్తుందా అనే అంశం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి చర్చకు దారితీస్తోంది.



## గ్రామసభల్లో నాలుగు పథకాలకు ధరఖాస్తులు స్వీకరణ

**-ఎంపీడీవో యంఏ కరీం**

**పరిగి, జనవరి 21 (ప్రజాజ్యోతి):**



తెలంగాణా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు పరిగి మండలంలో మంగళవారం నుండి గ్రామసభలు ప్రారంభించినట్లు పరిగి ఎంపీడీవో యంఏ కరీం తెలిపారు. ఇందులో భాగంగా రైతు భరేసాకు13, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 202, కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి 1156, ఇందిరమ్మ ఇండ్లకు 442 దరఖాస్తులు సేకరించినట్లు తెలిపారు. ఈ పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభిస్తుందని ఎంపీడీవో తెలిపారు.

## ఈటెల రాజేందర్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

**-బిజెపిసీనియర్ నాయకులు సంగ్రం**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి ఈటెల రాజేందర్ కి ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు సంగ్రం ఈ సందర్భంగా అన్నారు రాష్ట్ర రాజకీయాలు అనుగుణంగా ముందుకు తీసుకువెళ్లే గొప్ప నాయకుడు ఈటెల రాజేందర్ అని కొనియాడారు అందరితో మమేకమై ప్రతి ఒక్కరిని అభిమానంతో పిలుచుకుంటూ వెళ్లే మనిషి ఈటెల రాజేందర్ ఒక్కరేనని ఈ సందర్భంగా అన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నిరుద్యోగులకు ఉద్యోగులు రావాలన్నా నిరుపేదలకు ఇల్లు రావాలన్నా విద్య వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలన్న ఈటెల రాజేంద్ర గారికి అధ్యక్ష పదవి ఇచ్చి రానున్న రోజులలో తెలంగాణ బిజెపి తొలి ముఖ్యమంత్రి కావాలని వారు ఈ సందర్భంగా అన్నారు.

## ఈటెల రాజేందర్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

**- బిజెపిసీనియర్ నాయకులు సంగ్రం**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి ఈటెల రాజేందర్ కి ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు సంగ్రం ఈ సందర్భంగా అన్నారు రాష్ట్ర రాజకీయాలు అనుగుణంగా ముందుకు తీసుకువెళ్లే గొప్ప నాయకుడు ఈటెల రాజేందర్ అని కొనియాడారు అందరితో మమేకమై ప్రతి ఒక్కరిని అభిమానంతో పిలుచుకుంటూ వెళ్లే మనిషి ఈటెల రాజేందర్ ఒక్కరేనని ఈ సందర్భంగా అన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నిరుద్యోగులకు ఉద్యోగులు రావాలన్నా నిరుపేదలకు ఇల్లు రావాలన్నా విద్య వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలన్న ఈటెల రాజేంద్ర గారికి అధ్యక్ష పదవి ఇచ్చి రానున్న రోజులలో తెలంగాణ బిజెపి తొలి ముఖ్యమంత్రి కావాలని వారు ఈ సందర్భంగా అన్నారు

# సుప్రజ హాస్పిటల్ వారి మెడికల్ అవగాహన సదస్సు



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

నాగోల్ సుప్రజా హాస్పిటల్ మెడికల్ అవగాహన సదస్సు కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా వచ్చేసి ప్రతి వ్యక్తికి ఏదో ఒక రకమైన జబ్బు ఉండే ఉంటది దానిని వైద్యుల దగ్గర చెప్పినప్పుడే అతనికి ఉండే తీవ్రతలు తగ్గిపోతాయి అని తెలియజేశారు ఇక్కడి ప్రజలను ఉద్దేశించి అనేక రకాల సలహాలు సూచనలు తెలియజేశారు మా హాస్పిటల్ లో ఓపి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించబడును బిపి షుగర్ టుడికో ఈసీజీ మొదలైనవి ఉచితంగా నిర్వహించబడును ఒకవేళ హాస్పిటల్లో చనిపోయిన వ్యక్తి దగ్గర ఎలాంటి రుసుము తీసుకో బడదు అతని అంబులెన్స్ సహకారంతో ఇంటి వరకు ఉచితంగా పంపిస్తాము మా యొక్క వైద్య సేవలను ఉపయోగించుకోగలరని కోరుచున్నాము ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ ఇకోటి పవన్ కుమార్ బిజెపి డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ ఉపాధ్యక్షులు సంగ్రామ్ గీతారెడ్డి కోట విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంసిటిఎఫ్ నైతిక సాంస్కృతిక శిక్షణ కార్యక్రమం

– జేడీ లక్ష్మీనారాయణ రిటైర్డ్ ఐపీఎస్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



పిల్లలను సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నాడు శుభం కన్వెన్షన్ లో జరిగినటువంటి పిల్లల భవిష్యత్తు గురించి పరీక్షల్లో మెళుకువలు పరీక్షలు అంటే ఒక పండుగల జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు పిల్లలు ఈ దేశానికి దిక్సూచి లాంటివారని దేశం అభివృద్ధి చెందాలంటే యువత ఎంతో ఎదగాలని ఎంతో కష్టపడాలని నవ యువ సమాజం కోసం పాటుపడాలని దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉంటుందని గుర్తు చేశారు కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి ఈ దేశానికి సేవ చేసే భాగ్యం ప్రతి ఒక్కరికి దక్కాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఎంతో కష్టపలసి ఉంటుందని అన్నారు ఈ కష్టమే రేపటి భవిష్యత్తుకి పునాది అని అన్నారు చదువును ఏ విధంగా చదవాలనో వాటి మెలకువలు తెలిపారు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి ఇంజనీర్లుగా డాక్టర్లుగా సైంటిస్టులుగా ఉపాధ్యాయులుగా వివిధ రంగాలలో గొప్ప ఉన్నత స్థాయికి ఎదగాలని పిల్లలందరికీ హితువు చెప్పారు అలాగే పిల్లలు ఏ రంగంలో నైనా ఆసక్తి ఉన్నవారు ఆటలు పాటలు క్రీడలు లలో రాణించాలని అన్నారుఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి ప్రెసిడెంట్ రామ్మూర్తి సెక్రెటరీ రాముడు రెడ్డి జనరల్ సెక్రెటరీ జె వెంకటేష్ రాములు పద్మజ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

-మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

-ఘట్కేసర్ పరిధి, వార్డుల్లో ప్రజాపాలన గ్రామ సభలు




ఘట్కేసర్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ వార్డులలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మొదటి రోజు 1వ, 2వ, 3వ, 4వ, 5వ వార్డులలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ కొత్త పథకాల అమలుకు నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈనెల 24 వరకు సభలు నిర్వహించి, లబ్ధిదారుల ఎంపికకు తుది కసరత్తు జరగనుందని తెలిపారు. సభల్లో కుటుంబ సభ్యులు, ఆధార్ తదితర వివరాలతో కొత్తగా దరఖాస్తులు కూడా స్వీకరిస్తరని పేర్కొన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో దరఖాస్తు చేసుకోని వారు సభల్లో ఇవ్వొచ్చని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహా 4 కొత్త పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి విడత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. ఐతే స్థలం లేని అర్హుల జాబితా ఖరారు చేసే ప్రక్రియ కొన్నాళ్లుగా సాగుతోందన్నారు. ప్రజా పాలనలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కేంద్ర పథకానికి అనుగుణంగా రూపొందించిన మొబైల్ యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలు సేకరిస్తున్నారన్నారు. గ్రామాల్లో సర్వే ముగిసినా జీహెచ్ఎంసీ వరంగల్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో పూర్తి కాలేదన్నారు. ఇప్పటి వరకు జరిగిన సర్వే ప్రకారం సుమారు 31 లక్షల మందిని అర్హులుగా గుర్తించారన్నారు. వారిలో 18 లక్షల మందికి సొంత ఇంటి స్థలం ఉంటే, సుమారు 12 లక్షల మందికి స్థలం లేదన్నారు. స్థలం లేని సుమారు లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని సర్కార్ భావిస్తోందన్నారు. సుమారు 40 లక్షల దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నట్లు సమాచారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, మేనేజర్ వెంకటరెడ్డి, ఎస్ఐ శేఖర్, ఆర్ఐ సాయిరాం, కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ముత్యాలు యాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారు ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ, చిలుకురి హేమలత గోపాల్ రెడ్డి, కడుపోలా మల్లేష్, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్ రెడ్డి, షేక్ షౌకత్ మియా, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ చిలుకురి మచ్చేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగారాజు, నాయకులు మల్లేష్ యాదవ్, శశిధర్, వార్డ్ ఇంచార్జి సందీప్, మాజీ వార్డు మెంబెర్ వడ్లకొండ శివయ్య, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, వర్కింగ్ ప్రసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, మైసమ్మ గుట్ట ఉత్సవ కమిటీ సభ్యులు బొక్క శ్రీనివాస్ రెడ్డి సిరాజ్, నాగరాజు, సజల, బీజేపీ మండల్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ బొక్క జైపాల్ రెడ్డి, సల్లా శివ శశికళ, మహిళలు, పెద్దలు, కాలానివాసులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు

మోమిన్ పెట్ జనవరి 21 (ప్రజా జ్యోతి )



అర్హులైన ప్రతి కుటుంబానికిసంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్ పేర్కొన్నారు. మోమిన్ పెట్ మండల పరిధిలోని మేక వనం పల్లి చక్రంపల్లి. దేవరంపల్లి గ్రామంలో ఎంపీడీవో అధ్యక్షతన మంగళవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 24వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవో విజయలక్ష్మిమాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 15 ఏళ్ల తర్వాత రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని ఎంతో సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. 15 ఏళ్లుగా ఎంతోమంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వారి కళ నెరవేరినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు నాలుగు పథకాలకు గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి వ్యవసాయ అధికారి ఏవో శ్రీ భూపతి జయశంకర్ సిబ్బంది పంచాయతీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# అర్హుల ఎంపికలో కక్షపూరితంగా వ్యవహరించకండి

– కాంగ్రెస్ నాయకులను హెచ్చరించిన వైస్ చైర్మన్ మాధవరెడ్డి

ఘట్కేసర్, జనవరి 21 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీస్తున్నరు. గ్రామసభ ప్రారంభం అయ్యాక ప్రభుత్వ అధికారులు వివిధ పథకాలకు లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. దీనిపై గ్రామస్థులు అభ్యంతరం తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరగలేదన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి మాట్లాడుతూ అర్హుల ఎంపిక విషయం లో కక్షపూరితంగా వ్యవహరించవద్దని, పార్టీలకు అతీతంగా, పక్షపాతం లేకుండా అభ్యర్థులను ఎంపిక చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం క్రితం ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రజలందరికీ గ్యారంటీల పేర్లతో రైతులకు రుణమాఫీ, ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ.2500, అందరికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇస్తామని ఆశ చూపించి ప్రజల ఓట్లు వేయించుకొని ప్రభుత్వం వచ్చినంక ప్రజా పాలన అని అప్లికేషన్ తీసుకోవడమే కానీ అర్హులైన పేదలకు మాత్రం పథకాలు ఇవ్వడం లేదని విమర్శించారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని చెప్తున్నారని, ఇప్పటికైనా అర్హులైన వారందరినీ అధికారులు గుర్తించి వెంటనే వారికి కూడా ఈ పథకాలను అందే విధంగా చూడాలని సూచించారు. 2వ వార్డు కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సూచించిన వారికె కేటాయింపు వర్తిస్తుందని చెప్పటంతో చైర్మన్ భర్తపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.